ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

అన్నమయ్య

జిల్లా వార్తలు

7

శనివారం 18 అక్టోబరు 2025

విచారణలో ఏం చెప్పారో...!



విచారణకు సబ్‌జైలు నుంచి కట్టా సురేంద్రనాయుడును తీసుకెళుతున్న పోలీసులు

నకిలీ మద్యం కేసు నిందితుల కస్టడీ ● ప్రశ్నిస్తున్న సిట్‌బృందం అధికారి, కడప అసిస్టెంట్ డైరెక్టర్

- ఒక్కొక్కరిని వేర్వేరుగా విచారణ
- కట్టా సురేంద్రనాయుడు, సయ్యద్ హాజీ
- వీరు ఏం చెప్తారన్నదారిపై ఉత్కంఠ

మదనపల్లె/ములకలచెరువు, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో పెను సంచలనంగా మారిన ములకలచెరువు నకిలీ మద్యం కేసు విచారణ కీలక దశకు చేరుకుంటోంది. తంబళ్లపల్లె కోర్టు ఆదేశాల మేరకు మదనపల్లె సబ్‌జైలులో ఉన్న పదిమంది నిందితులను శుక్రవారం ఉదయం 10.40 గంటల సమయంలో ఎక్సైజ్ అధికారులు కస్టడీకి తీసుకున్నారు. ప్రత్యేక బలగాల మధ్య నిందితులను తొలుత జిల్లా ఆస్పత్రికి తరలించి వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం నక్కలదిన్నె సమీపంలోని ఎక్సైజ్ స్టేషన్‌కు తరలించారు. విజయవాడ నుంచి వచ్చిన సిట్‌బృందం అధికారి శ్రీనివాసరావు, కడప ఎన్‌ఫోర్స్‌మెంట్ అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్‌రెడ్డి, జిల్లా ఏఈఎస్ జోగేంద్ర నిందితులను ప్రశ్నిస్తున్నారు. ఒక్కో నిందితుడిని వేర్వేరుగా విచారిస్తున్నారు.

ములకలచెరువు కేంద్రంగా జరిగిన నకిలీ మద్యం తయారీ కేంద్రంపై ఈ నెల 3న ఎక్సైజ్ ఉన్నతాధికారులు దాడులు నిర్వహించి కృష్ణా జిల్లా ఇబ్రహీంపట్నానికి చెందిన సయ్యద్ హాజీ, విశాఖపట్నానికి చెందిన చుక్కల బాలరాజు, తమిళనాడుకు చెందిన గణేషన్ మనిమారమ్, అనంతన్ శ్రీనివాసన్, సూర్య జగదీషన్, వెంకటేషన్ సురేష్, ఒడిషాకు చెందిన మిథున్‌దాస్, అంత దాస్‌లతో పాటు పెద్దతిప్పసముద్రం మండలం కమ్మవారిపల్లెకు చెందిన కట్టా సురేంద్రనాయుడు, రంగసముద్రానికి చెందిన బెల్ట్‌షాపు నిర్వాహకుడు నాగరాజులను అరెస్టు చేసి రిమాండ్ నిమిత్తం మదనపల్లె సబ్‌జైలుకు తరలించారు. ఈ పదిమంది నిందితుల నుంచి కేసుకు సంబంధించి పూర్తి వివరాలు రాబట్టాలని ఎక్సైజ్ అధికారులు తంబళ్లపల్లె కోర్టులో కస్టడీ పిటీషన్‌ను దాఖలు చేయడంతో జడ్జి ఉమర్ ఫరూక్ అనుమతించారు. ఇందులో తొమ్మిది మంది నిందితులను రెండురోజుల పాటు, కట్టా సురేంద్రనాయుడును మూడురోజులు కస్టడీకి ఇచ్చారు. ఈ నేపథ్యంలో పదిమంది నిందితులను మదనపల్లె సబ్‌జైలు నుంచి కస్టడీకి తీసుకుని ఎక్సైజ్ స్టేషన్‌లో విచారిస్తున్నారు. ములకలచెరువు ఆర్‌ఐ ఇమ్రాన్ సమక్షంలో విచారించి పంచనామా రాశారు.

నలుగురు నిందితుల పీటీ వారెంట్‌కు అనుమతి

ములకలచెరువు నకిలీమద్యం కేసులో అరెస్టై మదనపల్లె సబ్‌జైలులో ఉన్న నలుగురు నిందితులను తమ కేసులో అరెస్టు చూపేందుకు అనుమతించాలని ఇబ్రహీంపట్నం ఎక్సైజ్ పోలీసులు వేసిన పీటీ వారెంట్‌కు విజయవాడలోని ఆరో అదనపు జ్యుడీషియల్ కోర్టు అనుమతించింది. వాదనలు విన్న కోర్టు కట్టా రాజు, అంతా దాస్, మిథున్‌దాస్, సయ్యద్ హాజీలను ఈ నెల 22న కోర్టులో హాజరుపరచాలని ఉత్తర్వులు ఇచ్చింది. దీంతో ఈ నలుగురు నిందితులను ఎక్సైజ్ పోలీసులు మదనపల్లె సబ్‌జైలు నుంచి తీసుకెళ్లి ఇబ్రహీంపట్నం కేసులో అరెస్టు చూపనున్నారు.

ఇద్దరే కీలకం

ఈ విచారణలో కట్టా సురేంద్రనాయుడు, ఇబ్రహీంపట్నానికి చెందిన సయ్యద్ హాజీల విచారణ కీలకంగా మారింది. ప్రధాన నిందితుడు జనార్దన్‌రావు అనుచరుడైన సయ్యద్ హాజీ, కట్టా సురేంద్రనాయుడు విచారణలో ఏం చెబుతారోనని ఉత్కంఠ నెలకొంది. వీరిద్దరిని ఉన్నతాధికారులు కస్టడీలో అధికంగా విచారించి కీలక విషయాలు రాబడుతున్నట్లు తెలుస్తోంది. వీరిద్దరూ కీలక వ్యక్తులు కాగా, మిగిలిన వారంతా ఇతర ప్రాంతాల నుంచి కూలి పనులకు వచ్చిన వారే. కస్టడీ విచారణలో కేసుకు సంబంధించి కీలక విషయాలు బయటపడే అవకాశం ఉన్నట్లు చెబుతున్నారు. తొమ్మిది మంది నిందితులను రెండోరోజు శనివారం విచారణ అనంతరం తిరిగి సబ్‌జైలుకు తీసుకెళ్లి అప్పగించనున్నారు. కీలక నిందితుడైన కట్టా సురేంద్రనాయుడును మూడోరోజు ఆదివారం కూడా విచారించనున్నారు.

సబ్‌జైలు.. ఎక్సైజ్ స్టేషన్ వద్ద హడావుడి

నకిలీ మద్యం కేసులో నిందితులైన పదిమందిని కస్టడీకి తీసుకుని విచారిస్తుండడంతో మదనపల్లె సబ్‌జైలు, ఎక్సైజ్ స్టేషన్ వద్ద హడావుడి నెలకొంది. కస్టడీకి తీసుకునేందుకు ఉదయం సబ్‌జైలు వద్దకు ఎక్సైజ్ పోలీసులు పెద్దఎత్తున చేరుకున్నారు. సబ్‌జైలులో ప్రాసెస్ మొత్తం పూర్తిచేసిన అనంతరం నిందితులను వైద్యపరీక్షల నిమిత్తం స్థానిక జిల్లా ఆసుపత్రికి, అక్కడి నుంచి ఎక్సైజ్ స్టేషన్‌కు తీసుకెళ్లారు. ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ వద్ద బందోబస్తు ఏర్పాటు చేశారు. అంతకుముందు సబ్‌జైలు వద్దకు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, వారి అనుచరులు చేరుకుని నిందితులను పలకరించే ప్రయత్నం చేశారు.

'దీపావళి'ని ఆనందంగా జరుపుకోవాలి

● కలెక్టర్ నిశాంత్‌కుమార్



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ నిశాంత్‌కుమార్

రాయచోటి (నేతాజీసర్కిల్), అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): దీపావళి పండుగను జిల్లా ప్రజలు ఆనందంగా, సురక్షితంగా జరుపుకునేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ నిశాంత్‌కుమార్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం రాయచోటి కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో దీపావళి పండుగ పురస్కరించుకొని బాణసంచా స్టాళ్ల అనుమతులు, భద్రతా చర్యలు, నిబంధనల పాటింపు తదితర అంశాలపై అన్ని మండలాల తహసీల్దార్లు, పోలీసు, అగ్నిమాపకశాఖ, విద్యుత్‌శాఖ తదితర అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని బాణసంచా తయారీ గోడౌన్లను, స్టాళ్లను పరిశీలించి షాపుల యాజమాన్యంతో సమావేశం నిర్వహించి తగు ఆదేశాలు ఇవ్వాలని సబ్‌కలెక్టర్, ఆర్డీవోను ఆదేశించారు. సమావేశంలో అడిషనల్ ఎస్పీ వెంకటాద్రి, డీఆర్‌వో మధుసూదన్‌రావు, అగ్నిమాపకశాఖ అధికారి అనిల్‌కుమార్, విద్యుత్‌శాఖ అధికారి చంద్రశేఖర్‌రెడ్డి, మ్యాజిస్టీరియల్ సెక్షన్ సూపరింటెండెంట్ భీమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

● ఎస్పీ ధీరజ్ కునుబిల్లి



రాయచోటిటౌన్, అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): రాబోయే దీపావళి పండుగను సురక్షితంగా జరుపుకునే క్రమంలో జిల్లాలో బాణసంచా విక్రయాలు, నిల్వల విషయంలో నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్పీ ధీరజ్ కునుబిల్లి శుక్రవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. ప్రభుత్వ నియమ నిబంధనలను తప్పక పాటించాలని, ఉల్లంఘిస్తే పేలుడు పదార్థాల చట్టం కింద కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. అవాంఛనీయ ఘటనలను నివారించేందుకు తక్షణమే ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని పోలీసు అధికారులకు ఎస్పీ ఆదేశాలు జారీ చేశారు. బాణాసంచా తయారీ, నిల్వ, విక్రయించే దుకాణాలు, గోడౌన్లను సంబంధిత ప్రభుత్వ శాఖల అనుమతి తప్పనిసరన్నారు. బాణాసచా నిల్వలపై, ఫైర్ సేఫ్టీ నిబంధనల అమలుపై పోలీసు అధికారులు ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తారన్నారు. 18 ఏళ్ల లోపు పిల్లలను బాణసంచా విక్రయాలు, తయారీ పనుల్లో ఉంచుకోరాదని, ప్రధానంగా గడ్డివాములు, పశువుల పాకలు, పెట్రోల్ బంక్‌ల వద్ద పటాకులు కాల్చవద్దన్నారు. ఎవరైనా అక్రమంగా విక్రయాలు, నిల్వలు చేస్తున్నట్లు తెలిస్తే డయల్ 100 గానీ, 112 నెంబర్లకు కాల్ చేసి తెలియజేయాలన్నారు. జిల్లా ప్రజలందరూ నిబంధనలు పాటించి ప్రమాద రహిత దీపావళి జరుపుకోవాలని ఎస్పీ జిల్లా ప్రజలను కోరారు.

ప్రిన్సిపాల్‌పై విచారణకు నోటీసులు

- రూ.63 లక్షలు దుర్వినియోగం
- మరో రూ.కోటికి పైబడి తేలని లెక్కలు
- ఇప్పటికే సస్పెండ్ అయిన ప్రిన్సిపాల్ ఆంజనేయులు
- రాయదుర్గంలో పనిచేస్తుండగా భారీ అవకతవకలు

కలికిరి, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): మదనపల్లె సీఎంఆర్ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ ఈఎంసీ ఆంజనేయులుపై విచారణకు ప్రభుత్వం శుక్రవారం నోటీసులు జారీ చేసింది. ఇప్పటికే సస్పెన్షన్‌లో వున్న ఆంజనేయులు రాయదుర్గం ఇన్‌చార్జ్‌గా విధులు నిర్వర్తిస్తూ మొత్తం రూ.1,08,03,768లు దర్వినియోగానికి పాల్పడ్డట్లు తేలింది. ఇందులో రూ.63,43,421లు స్వాహా చేసినట్లు నిర్ధారణ అయింది. ఈ మేరకు 2023లో జరిగిన ఆడిట్ నివేదికలో ఇదంతా బహిర్గతమైంది. దీనిపైన శాఖపరంగా జరిగిన విచారణలో రూ.8 లక్షలు దుర్వినియోగం చేసినట్లు ప్రిన్సిపాల్ కూడా అంగీకరించారు. విచారణ నివేదిక, ఆడిట్ నివేదికల ఆధారంగా మదనపల్లె ప్రిన్సిపాల్‌గా పనిచేస్తుండగా 2023 ఆగస్టు 31న ప్రభుత్వం ఆయన్ను సస్పెండ్ చేసింది. విద్యార్థుల వద్ద నుంచి వసూలు చేసిన ఫీజులు ప్రభుత్వానికి జమచేయకపోవడం, ప్రభుత్వం విడుదల చేసిన రూ.లక్షల స్కాలర్‌షిప్‌లు విద్యార్థులకు అందజేయకపోవడం వంటి 26 అంశాల్లో నిధులు దుర్వినియోగమైనట్లు ప్రభుత్వం జారీ చేసిన నోటీసుల్లో పేర్కొంది. దీనిపై పూర్తిస్థాయి విచారణ చేసేందుకు ఆయన నుంచి సంజాయిషీ కోరుతో ఈ నోటీసులు జారీ చేశారు. పది రోజుల్లోగా ఆయన సంజాయిషీ సమర్పించుకునేందుకు గడువిచ్చారు. ఈ మేరకు రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి, శిక్షణా శాఖ కార్యదర్శి కోన శశిధర్ ఈ నోటీసులు జారీ చేశారు.

పరిశ్రమలకు త్వరగా అనుమతివ్వండి

● కలెక్టర్ నిశాంత్‌కుమార్



అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ నిశాంత్‌కుమార్

రాయచోటి(నేతాజీసర్కిల్), అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): సింగిల్ డెస్క్ విధానంలో జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు ఔత్సా హిక పారిశ్రామిక వేత్తల నుంచి అందిన దరఖాస్తులకు త్వరితగతిన అనుమతు లు జారీ చేయాలని కలెక్టర్ నిశాంత్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక జిల్లా కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా పరిశ్రమలు ఎగుమతి ప్రోత్సా హక కమిటీ (డిస్ట్రిక్ట్ ఇండస్ట్రీస్ అండ్ ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ కమిటీ, డీఐఈపీసీ) కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. గడిచిన త్రైమాసికం లో అందిన దరఖాస్తుల పరిష్కారం, చిన్న, మధ్య తరహా పరిశ్రమల ప్రోత్సాహానికి వివిధ రాయితీల మంజూరు అంశాలపై సమీక్షించి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గడి చిన 45 రోజుల కాలంలో వివిధ పరిశ్రమల స్థాపనకు అనుమ తులు, రెన్యూవల్‌ను కోరుతూ మొత్తం పరిశ్రమల స్థాపనకు 967 దరఖాస్తులు అందగా సింగిల్ డెస్క్ విధానంలో వాటిలో 944 పరిశ్రమలకు అనుమ తులు మంజూరయ్యాయని, మిగిలిన 23 దరఖాస్తులు పరిశీ లనలో ఉన్నాయని తెలిపారు. ఈ దరఖాస్తులకు నిర్దిష్ట గడువు లోపు తగిన పరిష్కారం ఇవ్వాలని, నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలని పర్యావరణ పరిరక్షణ, ఫ్యాక్టరీల శాఖ, లీగల్ మెట్రోలశాఖ అధికారులను, బ్యాంకు అధికారులకు ఆదేశించారు. చిన్న, మధ్య తరహా పరిశ్రమల ప్రోత్సాహానికి పెట్టుబడి రాయితీ, ఉత్పాదక, సేవా రంగాల్లోని 8 యూనిట్లకు రూ.96.99 లక్షల విలువైన రాయితీల ప్రయోజనాలకు కమిటీ ఆమోదం తెలిపింది. పీఎంఈజీపీ, పీఎం విశ్వకర్మ పెండింగ్ దరఖాస్తులను సంబంధిత బ్యాకులు మంజూరు నివేదికలు వారం లోపు అందేలా చూడాల ని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ కృష్ణకిశోర్, డీఆర్ డీఏ పీడీ నాగేశ్వరరావు, రాయచోటి మున్సిపల్ కమిష నర్ రవి, జెడ్ఎంపీఐసీ రమణమూర్తి, జిల్లా రవాణాశాఖ అధికారి, విద్యుత్ శాఖ అధికారి డయా ఇండస్ట్రియల్ అసోసియేషన్ ప్రతినిధి రాజశేఖర్, టిక్కీ అసోసియేషన్ ప్రతినిధి రామ్మూర్తినాయక్, వివిధ శాఖల జిల్లా అధికారులు, డీఆర్‌డీఏ ఇతర పరిశ్రమల అసోసియేషన్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా అధ్యక్ష పదవి సుగవాసికేనా ?

● ఐవీఆర్‌ఎస్ కాల్స్‌లో అధిష్టానం అభిప్రాయ సేకరణ



రాయచోటి-ఆంధ్రజ్యోతి, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): జిల్లా టీడీపీ అధ్యక్ష పదవి టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి సుగవాసి ప్రసాద్ బాబుకే దక్కనున్నట్లు సమాచారం. దీనికి బలం చేకూర్చేలా శుక్రవారం జిల్లా అధ్యక్ష పదవి సుగవాసి ప్రసాద్ బాబుకు ఇస్తే ఎలా ఉంటుందని ఐవీఆర్‌ఎస్ కాల్స్ ద్వారా టీడీపీ అధిష్టానం అభిప్రాయం సేకరించింది. ఈ ఐవీఆర్‌ఎస్ కాల్స్‌లో కేవలం ప్రసాద్ ఒక్కరి పేరు మాత్రమే ఉండటంతో ఈ పదవి తమ నాయకుడికే వస్తుందని ఆయన వర్గీయులు పేర్కొంటున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా గుర్తింపు పొందిన మాజీ ఎంపీ, మాజీ ఎమ్మెల్యే సుగవాసి పాలకొండ్రాయుడు కుటుంబం నాలుగు దశాబ్దాలకు పైగా టీడీపీలోనే కొనసాగుతోంది. పార్టీ అధికారంలో ఉన్నా.. లేకపోయినా.. ఈ కుటుంబం టీడీపీలో కొనసాగి నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీకి గట్టి పునాది వేసిందని చెప్పవచ్చు. ఈ నేపథ్యంలో విధేయతకు పెద్దపీట వేస్తూ ప్రసాద్‌బాబుకు ఈ పదవి ఇవ్వనున్నారని, ఆయన సన్నిహిత వర్గాలు పేర్కొంటున్నాయి.

సుగవాసి ప్రసాద్‌బాబు 30 ఏళ్లకు పైగా టీడీపీలో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారు. 2014, 2019, 2024 సాధారణ ఎన్నికల్లో ఈయన టీడీపీ తరఫున టికెట్ ఆశించారు. పార్టీ టికెట్ ఇవ్వకపోయినప్పటికీ.. పార్టీ అభ్యర్థుల కోసం కృషి చేశారు. గతంలో రాయచోటి మున్సిపాలిటీలో కౌన్సిలర్‌గా ఎన్నికై టీడీపీ ఫ్లోర్ లీడర్‌గా వ్యవహరించారు. 2019 ఎన్నికలకు ముందు టీడీపీ ఆయనకు టీటీడీ పాలకమండలి సభ్యునిగా అవకాశం ఇచ్చింది. ప్రస్తుతం ఈయన టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

ఇప్పటివరకు అన్నమయ్య జిల్లా అధ్యక్షుడిగా జగన్‌మోహన్‌రాజు వ్యవహరిస్తున్నారు. అయితే ఇటీవల ఆయనకు రాజంపేట అసెంబ్లీ ఇన్‌చార్జిగా బాధ్యతలు అప్పజెప్పడంతో జిల్లా అధ్యక్ష బాధ్యతలు మరొకరికి ఇవ్వనున్నారు. ఈ నేపథ్యంలో రాయలసీమ స్థాయిలో బలిజ సామాజిక వర్గంలో ప్రత్యేక గుర్తింపు కలిగిన సుగవాసి కుటుంబానికి అన్న మయ్య జిల్లా అధ్యక్ష బాధ్యతలు ఇవ్వాలనే అభిప్రాయానికి టీడీపీ అధిష్టానం వచ్చినట్లు తెలుస్తోంది. కడప జిల్లా అధ్యక్షుని విషయమై ఐవీఆర్‌ఎస్ కాల్‌లలో ప్రస్తుత జిల్లా అధ్యక్షుడు ఆర్.శ్రీనివాసరెడ్డి, జమ్మలమడుగు టీడీపీ ఇన్‌చార్జ్ భూపేశ్‌రెడ్డిల గురించి అభి ప్రాయం సేకరించింది. అయితే అన్నమయ్య జిల్లా విషయానికొస్తే కేవలం సుగవాసి ప్రసాద్‌బాబు గురించి మాత్రమే అభి ప్రాయం సేకరించారు. దీంతో ఇక ప్రసాద్‌బాబు ఎన్నిక లాంఛనమేనని ఆయన వర్గీయులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

హంద్రీ-నీవా కాలువకు మరమ్మతులు షురూ..

● గుండ్లపల్లి వద్ద శరవేగంగా పనులు



హంద్రీ-నీవా కాలువ మరమ్మతు పనులు చేస్తున్న దృశ్యం

బి.కొత్తకోట, అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): మండలంలోని గట్టు పంచాయతీ తరిగోడు పంప్‌హౌస్‌కు సమీపంలోని గుండ్లపల్లి వద్ద 110.925 కి.మీ వద్ద హంద్రీ-నీవా కాలువ బుధవారం తెగిపోయిన విషయం తెలిసిందే. తరిగోడు వద్దనున్న 12వ పంపింగ్ స్టేషన్‌లో విద్యుత్ అంతరాయం వల్ల మోటార్లు పనిచేయక, దిగువన సత్యసాయిజిల్లా రామానాయక్ తాండా, బొంతలపల్లి, కొత్తపల్లి వద్దనున్న 9, 10, 11 పంపింగ్ స్టేషన్ల నుంచి వచ్చిన నీటితో కాలువ పొంగిపోయి గుండ్లపల్లి వద్ద తెంచుకుంది. అదే రోజు కలెక్టర్ నిశాంత్‌కుమార్ సంఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. హంద్రీ-నీవా పుంగనూరు బ్రాంచి కెనాల్ ద్వారా కృష్ణాజలాలు తరలుతున్నది కుప్పం నియోజకవర్గానికి కావడంతో కాలువతెగడం, ప్రవాహానికి బ్రేక్ పడటంపై సీఎం కార్యాలయం నుంచి ఆరాతీసి అధికారులకు అక్షింతలు పడినట్లు తెలుస్తోంది. దీంతో హంద్రీనీవా అధికారులు యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులకు శ్రీకారం చుట్టారు. అవసరమైన సామగ్రిని గురువారం సమకూర్చుకొని శుక్రవారం వర్షం కురుస్తున్నా పనులు మొదలెట్టారు. ఎక్స్‌కవేటర్లు, హిటాచి, ట్రాక్టర్ల సాయంతో పాటు, కూలీలను రప్పించి తెగిన కాలువగట్టును పూడుస్తున్నారు. ఎస్‌ఈ విఠల్‌ప్రసాద్ స్వయంగా గుండ్లపల్లి వద్ద వుండి, సిబ్బంది సాయంతో మరమ్మతు పనులు పర్యవేక్షిస్తున్నారు. ఒకటి రెండు రోజుల్లో కాలువను పునర్నిర్మాణం చేసి నీటి ప్రవాహాన్ని పునరుద్ధరిస్తామని అధికారులు పేర్కొన్నారు.

ప్రత్యేక భవనం ఎప్పుడు..?

- ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో కాన్పుల కష్టాలు
- పడకలు చాలక ఇబ్బందిపడుతున్న వైనం
- శాశ్వత భవనం ప్రతిపాదనలకే పరిమితమా?



కడప ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో కాన్పుల వార్డు


కడప సెవెన్ రోడ్స్, అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): కడప ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి కాన్పులు చేయడంలో మంచిపేరు తెచ్చుకుంది. చుట్టుపక్కల జిల్లాల నుంచి కూడా సర్వజన ఆసుపత్రికి కాన్పుల కోసం వచ్చేవారి సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. ప్రభుత్వ ఆసుపత్రిలో చాలావరకు సిజేరియన్ కాకుండా సాధారణ కాన్పులు చేసేందుకే ప్రయత్నిస్తున్నారు. దీనికి తోడు కాన్పుచేసే సమయంలో ఎటువంటి ఇబ్బంది తలెత్తినా.. అన్ని వసతులతో పాటు వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండడం కూడా రోగుల సంఖ్య పెరగడానికి కారణం. ఇలాంటి ఆసుపత్రిలో తగినన్ని పడకలు లేక కాన్పులకోసం వచ్చేవారు ఇబ్బంది పడుతున్నారు.

ప్రైవేటు ఆసుపత్రుల్లో సాధారణ కాన్పు చేయాలంటే రూ.30వేల నుంచి రూ.50వేలు వసూలు చేస్తున్నారు. అదే ప్రభుత్వ ఆసుపత్రిలో అయితే ఉచితంగా కాన్పు చేయడమే కాకుండా రూ.5వేలు తల్లీబిడ్డకు అందిస్తారు. చాలా వరకు సర్వజన ఆసుపత్రిలో ఆపరేషన్ లేని సాధారణ ప్రసవాన్ని చేస్తారు. దీనితో ఎక్కువ మంది పేదలు కాన్పుల కోసం ఇక్కడికే వస్తున్నారు. సర్వజన ఆసుపత్రిలో సరాసరిన నెలకు 400 కాన్పులు చేస్తున్నారు. ప్రతిరోజు ఓపీ 150 మంది చూపించుకుంటారు. రోజుకు 10 నుంచి 15 ఆపరేషన్లు జరుగుతాయి. 80 మంది అడ్మిషన్లు పొందుతుంటారు. వీరికి 23 మంది వైద్యులు వైద్య సేవలు అందిస్తారు. అదనంగా నర్సులు, ఆయాలు, ఇతర వైద్య సిబ్బంది మామూలే. కాన్పుల కోసం వచ్చే వారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతుండడంతో పడకలు సరిపోవడం లేదు. ఒక్కోసారి ఒక్కో పడకపై ఇద్దరేసి రోగులకు వైద్యం అందిస్తుంటారు. కాన్పుల కోసం వచ్చే వారి బంధువులు, సహాయకులతో ఆసుపత్రి పరిసరాలు ఒక్కోసారి నిండిపోతుంటాయి. ప్రత్యేక భవనం, అదనపు పడకలు వస్తే అందరికీ వెసులుబాటుగా వైద్యాన్ని అందించేందుకు అవకాశం ఉంటుంది.

ప్రత్యేక భవనం ప్రతిపాదనలతో సరి

కడప ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని కాన్పుల వార్డులో రోగుల సంఖ్య రోజురోజుకు అధికమవడంతో ప్రత్యేక భవనం కావాలంటూ ప్రతిపాదనలు చేసినప్పటికి ఫలితం లేకుండా ఉంది. 2006లో ఆసుపత్రి ప్రారంభించినప్పుడు కాన్పుల వార్డుకు 30 పడకలు కేటాయించారు. ప్రస్తుతం 120 పడకలు ఉన్నాయి. అవసరాన్ని బట్టి ఆసుపత్రి అధికారులే మరో 40 అదనపు పడకలతో వైద్యం అందిస్తున్నారు. కొన్ని అత్యవసర సందర్భాల్లో అవసరాన్ని బట్టి 200 పడకలను వినియోగిస్తున్నామని వైద్యులు అంటున్నారు. అయితే రోజుకు 10 నుంచి 15 కాన్పులు, 80 మంది అడ్మిషన్లు పొందే ఈ వార్డులో 120 పడకలు ఏమాత్రం సరిపోవు. ఆసుపత్రి అధికారులు ఈ సంఖ్య 200 చేసినా ఇది తాత్కాలికమే. దీనితో వచ్చిన వారిని ఆసుపత్రిలో చేర్చుకోలేక వైద్యులు.. బయట ఖరీదైన వైద్యం చేయించుకోలేక పేదలు ఇబ్బంది పడుతున్నారు. ప్రస్తుతం సర్వజన ఆసుపత్రికి వస్తున్నవారి సంఖ్య ప్రకారం కాన్పులవార్డు కోసం ప్రత్యేకంగా 300 పడకలతో భవనం ఏర్పాటుచేయాల్సి ఉంటుందని అధికారులు గుర్తించారు. ఈ మేరకు పలుమార్లు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. ఇవన్నీ ప్రతిపాదనలకే పరిమితమయ్యాయి. 300 పడకలతో ప్రసూతిభవనం ప్రత్యేకంగా ఏర్పాటుచేయడానికి సుమారు రూ.90కోట్లు ఖర్చు అవుతుందని ఏపీఎంఎస్‌ఐడీసీ ప్రభుత్వానికి నివేదించింది. ఇది ఎప్పటికి ఆచరణలోకి వస్తుందో చూడాలి మరి.

ప్రతిపాదనలు పంపాము



ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి గర్భిణీలు, గర్భకోశ వ్యాధుల సమస్యలపై వస్తున్న వారి సంఖ్య అధికంగా ఉంది. ఇతర విభాగాలతో పోలిస్తే 50శాతం అధికంగా రోగులు వస్తున్నారు. చిన్నపిల్లలు, గర్భిణీల వైద్యం కోసం 300 పడకల ఎంసీహెచ్ బ్లాక్ కావాలని ప్రతిపాదనలు పంపాం. ఇందుకు సుమారు రూ.90కోట్లు ఖర్చు అవుతుందని ఏపీఎంఎస్‌ఐడీసీ ప్రభుత్వానికి తెలిపింది. మెరుగైన వైద్యసేవలు అందించడానికి వైద్యులు, సిబ్బంది నిరంతరం కృషిచేస్తున్నారు.

- వెంకటేశ్వర్లు, సూపరింటెండెంట్, కడప సర్వజన ఆసుపత్రి

ముమ్మరంగా క్రిటికల్ కేర్ యూనిట్ పనులు



పనులను పరిశీలిస్తున్న మండిపల్లి లక్ష్మీప్రసాద్‌రెడ్డి

రాయచోటిటౌన్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ఆవరణంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి కృషితో రూ.23 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న క్రిటికల్ కేర్ యూనిట్ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. శుక్రవారం రాయచోటి నియోజకవర్గం టీడీపీ నాయకుడు డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్‌రెడ్డి పనులను పరిశీలించి త్వరితగతిన పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు సూచించారు.

వరి పైరు పరిశీలన

చిన్నమండెం, అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): మండలంలోని చాకిబండ గ్రామంలో వరి పొలాలను శుక్రవారం ఏవో గీత పరిశీలించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ వరిలో తెల్లచీడ నివారణకు రైతులు బ్యార జైడ్ 300 ఎంఎల్ ఎకరాకు పిచికారీ చేయాలని సూచించారు. ఈ మందు తెల్లచీడ, కాండం తొలుచు పురుగుకు కూడా బాగా పనిచేస్తుందన్నారు. తెల్లచీడ, సుడిదోమ రెండు ఉన్నట్లయితే డెలడాక్సిన్ 200 ఎంఎల్ పిచికారీ చేసుకోవాలన్నారు.

సూపర్ జీఎస్టీ- సూపర్ సేవింగ్స్‌ను సద్వినియోగం చేసుకోవాలి

● కలెక్టర్ నిశాంత్‌కుమార్

రాయచోటిటౌన్, అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): సూపర్‌జీఎస్టీ.. సూపర్ సేవింగ్స్‌ను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ నిశాంత్‌కుమార్, టీడీపీ నాయకుడు మండిపల్లి లక్ష్మీప్రసాద్‌రెడ్డి పిలుపునిచ్చారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో శుక్రవారం సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ షాపింగ్ ఫెస్టివల్‌ను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమాన్ని నెల రోజుల పాటు నిర్వహిస్తోందన్నారు. జీఎస్టీ తగ్గింపుతో రాష్ట్ర ప్రభుత్వం రూ.8 వేల కోట్లు ఆదాయాన్ని కోల్పోతున్నా ప్రజల సంక్షేమం దృష్ట్యా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి అంగీకరించిందన్నారు. రాయచోటిలో వాణిజ్య పన్నుల శాఖ, డీఆర్డీఏ తదితర శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన షాపింగ్ ఫెస్టివల్‌ను ప్రజలందరూ సందర్శించి జీఎస్టీ తగ్గింపుతో చేకూరుతున్న లబ్ధిపై అవగాహన పెంచుకోవాలన్నారు. టీడీపీ నాయకుడు డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లా ప్రజలందరూ అవగాహన పెంచుకోవాలన్నారు. ఆర్డీవో శ్రీనివాస్ మాట్లాడుతూ నేటి నుంచి మూడు రోజుల పాటు అన్నమయ్య షాపింగ్ ఫెస్టివల్‌కు జిల్లా ప్రజలందరూ విచ్చేసి అన్ని కార్యక్రమాల్లో పాల్గొనాలని కోరారు. అనంతరం జిల్లాలోని వివిధ పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు షాపింగ్ ఫెస్టివల్‌కు వచ్చిన ప్రజలను అలరించాయి. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, ఆర్డీవో శ్రీనివాస్, డీఆర్డీఏ పీడీ సత్యనారాయణ, రాయచోటి తహసీల్దార్ నరసింహకుమార్, వాణిజ్య పన్నులశాఖ అధికారులు, టూరిజం శాఖ అధికారి నాగభూషణం, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



మహిళా సంఘాలు తయారు చేసిన బ్యాగులను పరిశీలిస్తున్న కలెక్టర్ నిశాంత్‌కుమార్

మట్టిరోడ్లను బాగు చేయండి

రైల్వేకోడూరు, అక్టోబరు17(ఆంధ్రజ్యోతి): నియోజకవర్గంలోని మట్టిరోడ్లను బాగు చేయాలని జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షుడు పండుగోల మణి, నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య తెలిపారు. శుక్రవారం రైల్వేకోడూరు పట్టణంలోని ఒంటెలనగర్‌లో మట్టిరోడ్ల వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైల్వేకోడూరు, ఓబులవారి పల్లె, చిట్వేలి, పుల్లంపేట, పెనగలూరు మండలాల్లోని మట్టిరోడ్లను సిమెంట్ రోడ్లుగా మార్చాలని కోరారు. రైల్వేకోడూరు పట్టణంలోని ఒంటెలనగర్ వద్ద మట్టిరోడ్డుతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పిల్లలు నడవలేక జారిపడిపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల సీపీఐ కార్యదర్శి దార్ల రాజశేఖర్, వ్యవసాయ కార్మిక సంఘం ఉపాధ్యక్షుడు మల్లికా వెంకటరమణ, సీపీఐ మండల సహాయ కార్యదర్శి గంగాపూరి తేజ, సీపీఐ సభ్యురాలు పండుగోల రేణుక, ప్రజలు పాల్గొన్నారు.



ఒంటెలనగర్‌లో నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

● ఏపీ విద్యుత్ ట్రేడ్ యూనియన్స్ స్ట్రగుల్ కమిటీ

రాయచోటిటౌన్, అక్టోబరు17(ఆంధ్రజ్యోతి): విద్యుత్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఏపీ పవర్ జేఏసీ సమ్మెకు దిగితే, ఏపీ విద్యుత్ స్ట్రగుల్ కమిటీ అండగా ఉంటుందని సీఐటీయూ జిల్లా కార్యదర్శి అబ్బవరం రామాంజులు తెలిపారు. శుక్రవారం అన్నమయ్య జిల్లా విద్యుత్ భవన్ వద్ద యాజమాన్యంతో జరిగే చర్చలకు మద్దతుగా స్ట్రగుల్ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి రామాంజులు, యూఈఈయూ డివిజన్ కార్యదర్శి ఏవీ రమణ, యునైటెడ్ ఎలక్ట్రిక్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడలు కే. సుబ్రమణ్యంరాజు, జిల్లా నాయకులు ఖాదర్‌బాషా, రెడ్డెప్ప, యూఈసీడబ్ల్యూయూ కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడారు. విద్యుత్ సంస్థలోని కాంట్రాక్ట్ అండ్ ఔట్‌సోర్సింగ్ కార్మికులను సంస్థలో విలీనం చేసి రెగ్యులర్ చేయడానికి అడ్డంకులేమిటో చెప్పాలని డిమాండ్ చేశారు. నేరుగా వేతనాలు చెల్లించడంలో సంస్థకు రూ.192 కోట్లు మిగులుతాయన్నారు. వేతన వ్యత్యాసాలను సవరించవచ్చునని, పీస్ రేట్ వర్కర్లకు కనీసం వేతనం చెల్లించడం ద్వారా సంస్థకు కూడా ప్రయోజనం చేకూరుతుందన్నారు. గ్రేడ్-2 జేఎల్ఎంలకు సర్వీస్ రెగ్యులేషన్స్ వర్తింపజేయడానికి వచ్చే ఇబ్బందులు ఏంటి అనే విషయం చెప్పాలన్నారు. 1999 ఫిబ్రవరి 1వ తేదీ అనంతరం జాయిన్ అయిన కార్మిక ఉద్యోగుల కోసం పాత పెన్షన్ కోసం కమిటీ వేసి 20 ఏళ్లు గడుస్తున్న అదిగో వచ్చే ఇదిగో వచ్చే అంటూ మోసం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెన్షన్ బిక్ష కాదు అది కార్మిక, ఉద్యోగుల హక్కు అని, సంస్కరణల పేరుతో ఇష్టానుసారంగా గ్రేడ్-2 జేఎల్ఎంలను, డేటా ఎంట్రీ ఆపరేటర్లను, రకరకాల పేర్లు, రకరకాల స్కేళ్లల్లో యాజమాన్యం కార్మిక, ఉద్యోగుల పొట్టగొట్టే ప్రయత్నాన్ని, విద్యుత్ సంస్థలను ప్రైవేటు వారికి కట్టబెట్టే కుట్రలో భాగంగా కేంద్రం ఇచ్చిన విద్యుత్ అమెండెమెంట్ బిల్లును వ్యతిరేకిస్తున్నామన్నారు. సంస్థను ప్రైవేటీకరించడానికి సృష్టించిన, కాంట్రాక్ట్ వర్కర్, గ్రేడ్-2 జేఎల్ఎం, పీస్ రేట్ వర్కర్ల ప్రయోజనాల కోసం అందరికీ పాత పెన్షన్ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ కార్మిక యూనియన్ నాయకులు రామానుజన్‌రెడ్డి, ఈశ్వరయ్య, గజేంద్ర, ప్రభాకర్‌రెడ్డి, భాస్కర్, రవీంద్రారెడ్డి, జ్యోష్ణశృతి, రాధిక, అర్చన, సింధు, శృతి, భానుమతి, చిన్నరాజు, నాగార్జున, మల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాజంపేట టౌన్ : పట్టణంలోని విద్యుత్ కార్యాలయం ఎదుట విద్యుత్ కార్మికులు నిర్వహించిన ధర్నాకు సీఐటీయూ మద్దతు తెలిపింది. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు సీహెచ్ చంద్రశేఖర్, జిల్లా సహాయ కార్యదర్శి రవికుమార్, యూఈఈయూ జిల్లా కార్యదర్శి వి.శ్రీహరి, స్టేట్ ఆఫీస్ బ్యారర్ కిరణ్‌కుమార్, యూఈసీడబ్ల్యూయూ డివిజన్ కార్యదర్శి బాలక్రిష్ణ, డివిజన్ అధ్యక్షులు సుధాకర్, సురేంద్ర, ఎరుకులరెడ్డి, నాగబాలాజీ తదితరులు పాల్గొన్నారు.



విద్యుత్ కార్యాలయం ఎదుట నిరసన తెలియజేస్తున్న ఏపీ విద్యుత్ ట్రేడ్ యూనియన్ స్ట్రగుల్ కమిటీ నేతలు

గ్రామ పంచాయతీలు స్వయంసమృద్ధి సాధించాలి

గాలివీడు, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): గ్రామ పంచాయతీలన్నీ స్వయం సమృద్ధిని సాధించాలని ఎంపీడీవో చంద్రమౌళి, ఈశ్వర్ అభిలషించారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ సభాభవనంలో ఓన్ సోర్స్ రెవెన్యూ విధానంపై సర్పంచులకు, కార్యదర్శులకు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు రెండు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమర్థవంతమైన స్థానిక పాలనకు క్షేత్రస్థాయిలో నాణ్యమైన ప్రజా సేవలు అందించడానికి గ్రామ పంచాయతీల ఆర్థిక స్వావలంబన కీలకమని ప్రభుత్వం గుర్తించిందన్నారు. అందుకు అనుగుణంగా ప్రతి గ్రామ పంచాయతీ ఆర్థికంగా స్వయం ప్రతిపత్తి సాధించడానికి తగిన ప్రణాళికలను రూపొందించుకోవాలన్నారు. పన్నుల రూపంలోనూ, టోల్ వసూల్ రూపంలోనూ, కొత్త వాణిజ్య సముదాయాలను ఏర్పాటు చేసుకోవడంలోనూ పంచాయతీలకు ఉన్న అధికారులను ఉపయోగించుకోవాలని తెలిపారు. గ్రామ పంచాయతీ సామాజిక న్యాయంతో కూడిన ఆర్థిక అభివృద్ధి, ప్రణాళికలు రూపొందించుకోవడం, బహుముఖ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం, మౌలిక సదుపాయాలు కల్పించడం, ఆర్థిక లాభదాయకమైన కార్యకలాపాలను చేపట్టడం, సంక్షేమ కార్యక్రమాలు రూపొందించి అమలు చేయడం ప్రధాన విధిగా భావించాలని తెలిపారు.



గాలివీడు: శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపీడీవో చంద్రమౌళీశ్వర్

లక్కిరెడ్డిపల్లె: గ్రామ పంచాయతీ అభివృద్ధిలో గ్రామ కార్యదర్శులదే కీలకపాత్ర అని ఎంపీడీవో రెడ్డెయ్య అన్నారు. శుక్రవారం స్థానిక ఎంపీడీవో సభాభవనంలో గ్రామ పంచాయతీ ద్వారా ఆదాయ వనరులు పెంపొందించడం ఎలా అన్న విషయాలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. పంచాయతీ సెక్రటరీలు, డిజిటల్ అసిస్టెంట్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

నందలూరు: గ్రామ పంచాయతీల్లో సొంత ఆదాయ వనరుల సృష్టి పన్ను, పన్నేతర ఆదాయ వనరులు పెంపొందించుకొనుటకు తీసుకోవాల్సిన చర్యలను ఎంపీడీవో ప్రసాద్ వివరించారు. ఏవో హబీబుల్లా, గ్రామ పంచాయతీ సర్పంచ్‌లు, కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్‌లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

టపాసుల వ్యాపారులు నిబంధనలు పాటించాలి

రైల్వేకోడూరు, అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): టపాసుల వ్యాపారులు నిబంధనలు తప్పక పాటించాలని రైల్వేకోడూరు తహసీల్దార్ కోనేటి అమర్‌నాథ్ తెలిపారు. శుక్రవారం తహసీల్దార్ కార్యాలయంలో పోలీస్, రెవెన్యూ, ఫైర్, విద్యుత్ అధికారుల సమక్షంలో లాటరీ పద్ధతిన 40 దుకాణాలను కేటాయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైల్వేకోడూరులో 40 దుకాణాలకు అనుమతి ఇస్తున్నామని, గతంలో రెడ్డివారిపల్లె సమీపంలోని మైదానంలో దుకాణాలు ఏర్పాటు చేసుకునే వారని, అక్కడ రోడ్డు అనుకూలత లేని కారణంగా శ్రీకృష్ణా సినిమా థియేటర్ వెనుక భాగంలోని స్థలాన్ని కేటాయించినట్లు తెలిపారు. నిబంధనలు పాటించకుండా, ప్రమాదాలకు కారణమైతే లైసెన్సు రద్దు చేసి కేసునమోదు చేస్తామన్నారు.

పెనగలూరు: పెనగలూరు ఉన్నత పాఠశాల మైదానంలో మాత్రమే టపాసులు విక్రయించాలని పెనగలూరు తహసీల్దారు డి.అమరేశ్వరి, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రామ్మోహన్ తెలిపారు. పెనగలూరు మండలంలో ఐదు దుకాణాల ఏర్పాటుకు దరఖాస్తులను అమోదిస్తూ జిల్లా కలెక్టర్‌కు సిఫారసు చేశామన్నారు.

చెరువులో పడి వ్యక్తి మృతి

రాయచోటిటౌన్, అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి) పశువులను మేతకు తీసుకెళ్లిన ఓ వ్యక్తి చెరువులో పడి మృతి చెందాడు. వివరాలిలా ఉన్నాయి శిబ్యాల గ్రామానికి చెందిన పఠాన్ మున్నా (42)గురువారం పశువులను మేతకు తీసుకెళ్లాడు. రాత్రైనా ఇంటికి రాకపోవడంతో అతని భార్య మున్నా రాయచోటి అర్బన్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కాగా, శుక్రవారం ఉదయం స్థానికులు చెరువులో అతని మృతదేహాన్ని గుర్తించారు. ప్రమాదవశాత్తూ చెరువులో పడి ఈత రాకపోవడంతో మృతి చెందినట్లు భావిస్తున్నారు. పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించారు.

సమష్టి కృషితోనే క్యారమ్స్ టోర్నమెంట్ విజయవంతం

నందలూరు, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి) : యంగ్ మెన్స్ క్యారమ్స్ అసోసియేషన్ సభ్యుల సమిష్టి కృషితోనే దక్షిణ భారత స్థాయి క్యారమ్స్ టోర్నమెంట్ విజయవంతమైందని టోర్నమెంట్ నిర్వాహకులు ఆర్ముగం విశ్వనాథం, బీఎస్ శంకర్ తెలిపారు. గురువారం రాత్రి స్థానిక రైల్వే కళాక్షేత్రంలో టోర్నమెంట్ విజయోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ ఆటగాడు గురుప్రసాద్‌ను శాలువతో సత్కరించారు. టోర్నమెంట్ నిర్వహణకు సహకారం అందించిన ప్రతిఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు.

డాక్టర్ల సమ్మెకు పీహెచ్‌సీ సిబ్బంది మద్దతు

ఒంటిమిట్ట, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ డాక్టర్ల సమ్మెకు ఒంటిమిట్ట ఆరోగ్య సిబ్బంది సంఘీభావం తెలిపారు. శుక్రవారం ఉదయం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎదుట నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. టైం బాండ్ ప్రమోషన్ గిరిజన ప్రాంత అలవెన్స్ సంచార చికిత్స అలవెన్స్ జీవో నంబరు 99 రద్దు చేయాలని, ఐదేళ్ల వరకు పీజీ సీట్లను 15 శాతం నుంచి 20 శాతం వరకు పెంచాలని కోరుతూ వైద్యాధికారులు ఈనెల ఒకటో తేదీ నుంచి సమ్మె చేస్తున్నారు. ఈ సమ్మెకు మద్దతు తెలుపుతున్నట్లు ఒంటిమిట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది తెలిపారు.

దోమలపై నిర్లక్ష్యం తగదు

సిద్దవటం, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి) : డెంగ్యూ చికున్‌గున్యా కారకాలైన దోమల నియంత్రణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పి.కొత్తపల్లె వైద్యాధికారి డాక్టర్ రంగలక్ష్మీ ఆధ్వర్యంలో సిద్దవటం మండలంలోని సంటిగారిపలెలో శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మలేరియా సబ్‌యూనిట్ అధికారి ఇండ్ల సుబ్బరాయుడు మాట్లాడుతూ రాత్రి వేళలో దోమలు కుట్టకుండా దుస్తులు ధరించి ఉండాలని గృహాల పరిసర ప్రాంతాల్లో నీరు నిల్వలేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

శ్రీకృష్ణదేవరాయలుకు నివాళి

రైల్వేకోడూరు, అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): పరిపాలనా దక్షుడు శ్రీకృష్ణదేవరాయలు అని కాపు నాయకులు మందల నాగేంద్ర, ముద్దపోలు సభాపతి, నల్లంశెట్టి యానాదయ్య తెలిపారు. శుక్రవారం శ్రీకృష్ణదేవరాయలు 496వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం మాట్లాడుతూ ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఆయన అనేక సేవా కార్యక్రమాలు చేశాడని కొనియాడారు. కాపులు ఆయన అడుగుజాడల్లో నడవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాపు నాయకులు నందా బాల, సీహెచ్ రమేష్‌బాబు, దాసరి వీరేంద్ర, రత్నయ్య, బండారు మల్లి, శోడిశెట్టి సుబ్రహ్మణ్యం, ఎస్. సుబ్రహ్మణ్యం, రాము, మర్రిరెడ్డి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



శ్రీకృష్ణదేవరాయలుకు నివాళులర్పిస్తున్న కాపు నాయకులు

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

సుండుపల్లె, అక్టోబరు17 (ఆంధ్రజ్యోతి): బాల్య వివాహాలు చేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని రాయవరం సర్పంచ్ షరీఫ్ తెలిపారు. అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా శుక్రవారం రాయవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆయన మాట్లాడుతూ పురుషులతో పాటు మహిళలు సమాజంలో అన్ని రంగాల్లో రాణిస్తున్నారని తెలియజేశారు. బాలికలను బాగా చదివిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. బాలికలను చదివించి ప్రయోజకులను చేయాలన్నారు. అనంతరం నిర్వహించిన వ్యాస రచన పోటీల్లో రాణించిన విద్యార్థినులకు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. సూపర్‌వైజర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



విద్యార్థినులకు బహుమతులు అందజేస్తున్న సర్పంచ్ షరీఫ్

బాలికలకు చైల్డ్ హెల్ప్‌లైన్‌పై అవగాహన

గాలివీడు, అక్టోబరు17 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంతోపాటు, గొట్టివీడులోని ప్రభుత్వ పాఠశాలల్లో శుక్రవారం అంతర్జాతీయ బాలిక దినోత్సవ నిర్వహించారు. ఈ వివిధ పోటీలు నిర్వహించిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సోనీ చైల్డ్ హెల్ప్ లైన్, వ్యక్తిగత పరిశుభ్రత, పౌష్టికాహారం, గుడ్ టచ్ బ్యాడ్ టచ్‌పై బాలికలకు అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో అంగన్వాడీ కార్యకర్తలు ఓబులమ్మ, ఇరగమ్మ, వెంకటరత్నమ్మ, నాగరత్న, బాలికలు పాల్గొన్నారు.

రామాపురం : మండలంలోని ఆదర్శ పాఠశాల, కస్తూర్బా బాలికల పాఠశాలల్లో విద్యార్థులకు, ఏపీ మోడల్ స్కూల్‌లో ఉపాధ్యాయులకు వివిధ పోటీలను నిర్వహించారు. బహుమతులు అందజేశారు. ప్రిన్సిపాల్ శ్యామలాదేవి, కస్తూర్బా ప్రిన్సిపాల్ పుష్పలత, ఉపాధ్యాయులు వెంకట రవికుమార్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సుజాత రెడ్డి, అరుణకుమారి, వెంకట రవికుమార్ పాల్గొన్నారు.

పెనగలూరు: నాయుడువారిపల్లె ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు ఇండ్ల గంగాధర్‌బాబు, కేజీబీవీ పాఠశాలలో ఎస్‌వో సుచరిత అధ్యక్షతన లింగ వివక్ష, బాలికల చదువు, ప్రాముఖ్యత అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతి ప్రదానం చేశారు. పెనగలూరు ఐసీడీఎస్ సెక్టార్ సూపర్‌వైజర్ విజయకుమారి, ఏఎస్ఐ రాముడు పాల్గొన్నారు.

19న సర్వీస్ రూల్స్‌పై టీచర్లకు అవగాహన

రాయచోటి - నేతాజీ సర్కిల్, అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): 2025 డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయులుగా నియమితులైనవారికి ఈ నెల 19న ఆదివారం రాయచోటి డైట్ కేంద్రంలో రాష్ట్ర జాతీయ ఉపాధ్యాయ పరిషత్ (ఆర్‌జేయూపీ) ఆధ్వర్యంలో ఉపాధ్యాయ సర్వీస్ రూల్స్, మెడికల్ లీవ్స్‌పై నిపుణులైన ఉపాధ్యాయులతో అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆర్‌జేయూపీ జిల్లా అధ్యక్షుడు సిద్దయ్య, జనరల్ సెక్రటరీ చంద్రశేఖర్‌రెడ్డిలు ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. నూతన గురువులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

జాబ్‌కార్డుదారులు ఈకేవైసీ చేయించుకోవాలి

రాయచోటి - నేతాజీ సర్కిల్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం జాబు కార్డు ఉన్న ప్రతి కుటుంబం ఈకేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలని సంబేపల్లె ఏపీవో రెడ్డి జవహర్ తెలిపారు. శుక్రవారం రెడ్డివారిపల్లె గ్రామం కొత్తపల్లెలో ఈకేవైసీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉపాధి హామీ పథకంలో శ్రామికులందరూ తప్పనిసరిగా ఈకే వైసీ చేయించుకోవాలన్నారు. ఒకవేళ ఈకేవైసీ చేయించుకోకపోతే జాబ్‌కార్డు చెల్లుబాటు కాదని, ఉపాధి హామీ పని కల్పించడం వీలుకాదన్నారు. జాబ్ కార్డు ఉండి స్వగ్రామంలో లేకున్నా గ్రామం యొక్క ఫీల్డ్ అసిస్టెంట్ వద్దకు వచ్చి ఈకేవైసీ త్వరగా చేయించుకోవాలన్నారు. ఇది కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీలో ప్రవేశపెట్టిన పథకం అన్నారు. ఉపాధిలో అక్రమాలకు చోటు లేకుండా ఈ పద్ధతి ద్వారా పనులు కల్పిస్తామన్నారు.



ఈకేవైసీ కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న ఏపీవో రెడ్డిజవహర్

బోళాశంకర్ ఆధ్వర్యంలో అన్నదానం

రైల్వేకోడూరు, అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): బోళాశంకర్ సేవా సమితి ఆధ్వర్యంలో శుక్రవారం ధర్మాపురంలో పేదలకు అన్నం పొట్లాలను అందజేశారు. ఈ సందర్భంగా బోళాశంకర్ సేవా సమితి అధ్యక్షుడు మందల నాగేంద్ర మాట్లాడుతూ తన అన్న సుబ్రహ్మణ్యం కుమారుడు మందల ప్రతాప్ పుట్టిన రోజు సందర్భంగా అన్నదానం చేశామని తెలిపారు. సభ్యులు సీహెచ్ రమేష్‌బాబు, రాజేశ్వరమ్మ, ఉత్తరాది శివకుమార్, భాస్కర్, నాగరాజ, శంకర్, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

గ్రామ దేవత విగ్రహ ప్రతిష్ఠ

సుండుపల్లె, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కంచిపాటివాండపల్లెలో శుక్రవారం గ్రామ దేవత, నాగపడగల విగ్రహ ప్రతిష్ఠ చేశారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి చప్పిడి మహేశ్ నాయుడు పూజలు నిర్వహించారు. అన్నదానం చేశారు. నాయకులు సుబ్బరామరాజు, చప్పిడి రమేశ్‌నాయుడు, రామాశ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి వ్యాసరచన పోటీ విజేత విఘ్నేశ్వరి

వీరబల్లి, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): అంతర్జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా ఈ నెల 11న బాలికా సంరక్షణ అంశంపై నిర్వహించిన జిల్లా స్థాయి వ్యాసరచన పోటీల్లో వీరబల్లి మండలం పెద్దివీడు రెడ్డివారిపల్లె పాఠశాలకు చెందిన విఘ్నేశ్వరికి ప్రథమ స్థానం దక్కింది. శుక్రవారం ఆమెకు రూ.5 వేలు నగదు బహుమతి, జ్ఞాపిక అందుకుందని ప్రధానోపాధ్యాయుడు శివయ్య తెలిపారు. జిల్లా విద్యాశాఖ అధికారి సుబ్రమణ్యం విద్యార్థినిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



విద్యార్థినిని అభినందిస్తున్న డీఈవో

సీజేపై దాడి చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి

రైల్వేకోడూరు, అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): సుప్రీంకోర్టు జస్టిస్ బీఆర్ గవాయ్‌పై దాడి చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర నాయకులు నరిగిపాటి చెంగయ్యమాదిగ డిమాండ్ చేశారు. శుక్రవారం రైల్వేకోడూరు తహసీల్దార్ కార్యాలయం ఎంఆర్‌పీఎస్ నాయకులు, కార్యకర్తలు నిరసన వ్యక్తం చేశారు.






ఎడతెరిపి లేని వర్షం.. పూల రైతుకు కష్టం

- కిలో రూ.40కి పడిపోయిన ధర
- లబోదిబోమంటున్న రైతన్నలు

రాజుపాలెం, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): ఎడతెరిపి లేని వర్షాలతో పూల రైతులకు కష్టాలు నష్టాలు తప్పడం లేదు. గత 15 రోజులుగా రోజూ వర్షం పడుతుండడంతో దిగుబడి తగ్గడంతో పాటు రేటు కూడా పతన మైందని పూలరైతులు ఆవేదన చెందుతున్నారు.

రాజుపాలెం మండలంలోని టంగుటూరు, దువ్వూరు మండలంలోని క్రిష్ణంపల్లె, బయనపల్లె, జిల్లెల్ల, కానగూడూరు గ్రామాల్లో కుందూనది పరివాహక ప్రాంతంలో బోర్ల కింద దాదాపు 200 ఎకరాల్లో చామంతి, రోజాపూలు, కాకడాలు, మల్లెలు, కనకాంబరాల పూలతోటలు సాగులో ఉన్నాయి. అయితే గత నెల దసరా ఉత్సవాల్లో అధిక రేట్లు పలికిన పూల ధరలు క్రమేణా వర్షాలు అధికం కావడంతో పూల దిగుబడులు తగ్గాయి. ఇక రోజూ వర్షం పడుతుండడంతో గిట్టుబాటు ధర కూడా లేదు. కానగూడూరు మార్కెట్లో కిలో రూ.30 నుంచి 40 పలుకుతుండడంతో కూలీల ఖర్చు కూడా రాదని రైతులు ఆవేదన చెందుతున్నారు. ఒక కూలీకి రూ.250 కూలి డబ్బులు చెల్లిస్తుంటే... రోజుకు 5 నుంచి 10 కేజీలు మాత్రమే పూలు కోస్తారని.. కనీసం కూలీ డబ్బులు కూడా రావడం లేదన్నారు. గతంలో బంతి పూలు రూ.50 నుంచి రూ. 200 అమ్మిన రోజులు కూడా ఉన్నాయని, ఇప్పుడు ఆ రేటు రావడం లేదని రైతులు వాపోయారు.

ఒక వారం ఇలాగే వర్షాలు కొనసాగితే పంట తీసేయడం తప్ప వేరే మార్గం లేదని రైతులు చెబుతున్నారు. ప్రభుత్వం నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు. అలాగే పూల సాగు చేపట్టే రైతులకు రాయితీ రూపంలో మొక్కలు, పురుగుమందులు అందించాలని కోరుతున్నారు.

ఉచిత డ్రైవింగ్ శిక్షణకు ఇంటర్వ్యూలు


ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రాజ్యలక్ష్మి

కడప ఎన్టీఆర్ సర్కిల్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): భారీ మోటరు వాహనాల డ్రైవింగ్‌లో ఎస్సీలకు ఉచిత శిక్షణ కోసం శుక్రవారం ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టరు డాక్టర్ జి.రాజ్యలక్ష్మి ఇంటర్వ్యూలు నిర్వహించారు. లైట్ మోటరు వెహికల్ లైసెన్సు కలిగిన 20 నుంచి 40 సంవత్సరాల్లోపు వయసున్న అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరారు. ఈ మేరకు జిల్లాలో 16 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఇంట ర్వ్యూలకు 15 మంది హాజరయ్యారు. వీరిలో నుంచి పది మందిని ఎంపిక చేయనున్నట్లు ఈడీ తెలిపారు. శిక్షణకు ఎంపికైన అభ్యర్థులకు ఏపీఎస్ఆర్టీసీ మేనేజరు ఆధ్వర్యంలో భారీ మోటరు వెహికల్ డ్రైవింగ్‌లో శిక్షణ ఇచ్చి, శిక్షణ పూర్తయ్యాక అభ్యర్థులకు సర్టిఫికెట్లు అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీఓ ప్రసాద్, ఆర్టీసీ డీఎం కన్యాకుమారి పాల్గొన్నారు.

విద్యుత్తు షాక్‌కు గురై వ్యక్తి మృతి


రాంబాబు మృతదేహం

జమ్మలమడుగు, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): మండలంలోని భీమరాయునికొట్టాల (బీఆర్) గ్రామంలో శుక్రవారం విద్యుత్తు షాక్‌కు గురై వల్లెపు రాంబాబు (40) అనే వ్యక్తి మృతి చెందాడు. పోలీసుల వివరాల మేరకు... రాంబాబు తన ఇంటిలో సెల్ చార్జింగ్ పెట్టి.. పూర్తయిన తర్వాత తీసే సమయంలో ప్లగ్‌బాక్స్ పాతది కావడంతో చేతిలోకి రావడంతో విద్యుత్తు షాక్‌కు గురై పడిపోయాడు. కుటుంబసభ్యులు 108కు సమాచారం ఇవ్వడంతో సిబ్బంది ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించి అప్పటికే మృతిచెందినట్లు నిర్ధారించారు. సమాచారం తెలిసిన ఎస్ఐ రామకృష్ణ, సిబ్బంది ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. మృతుడు రాంబాబు కూలి పనులు చేసుకుని జీవనం సాగించేవాడు. ఈయనకు భార్య రూపావతి, ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జమ్మలమడుగు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ నరేష్‌బాబు, ఎస్ఐ రామకృష్ణ తెలిపారు.

విద్యుత్‌తీగలు తగిలి రెండు గేదెలు...

వల్లూరు, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని భాకరాపురం గ్రామంలో విద్యుత్ తీగలు తగులుకుని శుక్రవారం రెండు గేదెలు మృతి చెందినట్లు బాధిత రైతు తెలిపారు. వివరాల్లోకి వెళితే.. గురువారం రాత్రి కురిసిన గాలి వానకు భాకరాపురం గ్రామ సమీపంలోని పొలాల్లో విద్యుత్ లైన్లు తెగి నేల మీద పడ్డాయి. శుక్రవారం ఉదయం 10గంలకు సమయంలో గ్రామానికి చెందిన టి.నాగేశ్వర్‌రెడ్డి అనే రైతు తన గేదెలను మేపడానికి పొలాలకు తోలుకుని వెళ్లాడు. పొలంలో తెగి పడి ఉన్న విద్యుత్ తీగలు మొదట వెళుతున్న రెండు గేదెలకు తగలడంతో షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందాయి. గేదెలు మృతి చెందడాన్ని గమనించిన రైతు అప్రమత్తమై మిగలిన గేదెలను పక్కకు తోలడంతో అవి సురక్షితంగా బయటపడ్డాయి. సుమారు ఒకటిన్నర లక్ష నష్టపోయినట్లు బాధిత రైతు తెలిపారు.

బోటు షికారుపై జిల్లా అధికారుల ఫిర్యాదు

జమ్మలమడుగు, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): గండికోటలో అనుమతిలేని బోటు షికారుపై శుక్రవారం రాత్రి 7.30 గంటలకు కడప టూరిజం డివిజన్ ఇన్‌చార్జి మల్లికార్జునగౌడ్, మరో అధికారి సీఐ నరేష్‌బాబును కలిసి ఫిర్యాదు చేశారు.

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

ఇటీవల గండికోటలో అనుమతిలేని బోటు షికారుపై ఫిర్యాదు వెల్లువెత్తాయి. ఆంధ్ర జ్యోతి దిన పత్రికలో కథనం ప్రచురితమైంది. స్పందించిన జిల్లా అధికారులు జమ్మలమడుగు అర్బన్ పోలీసు స్టేషన్‌లో సీఐ నరేష్‌బాబును కలిసి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఆ దిశగా సీఐ నరేష్‌బాబు గండికోటకు వెళ్లి పరిశీలిస్తామని తెలిపారు.

భర్త గొడవ పడ్డాడని భార్యపై దాడి

మైదుకూరు అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): భర్త గొడవ పడ్డాడన్న కక్షతో భార్యపై దాడి చేసిన ఘటన మైదుకూరులో జరిగింది. స్థానిక అరుంధతీనగర్‌కు చెందిన గద్దె రవి ఈనెల 11 తేదీ బచ్చనపల్లి పాలకొండయ్యతో గొడవ పడ్డాడు. ఈ కక్షతో 14వ తేదీ రవి భార్య సుజాతపై పాలకొండయ్యతో పాటు రాజేష్, పెద్ద ఓబులేసులతో కలిసి దాడి చేసి గాయపరిచారు. ఆమెను ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. ఈ మేరకు మైదుకూరు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు తెలిపారు.

వేపచెట్టుకు నిప్పు..


వేప చెట్టు నుంచి ఎగిసి పడుతున్న పొగలు

కాశినాయన అక్టోబరు 17 (ఆంధ్ర జ్యోతి): మండలంలోని ఉప్పలూరు గ్రామంలో పెద్దపీరయ్య స్వామి దర్గా లోపల ఉన్న వేపచెట్టు నుంచి శుక్రవారం దట్టమైన పొగలు బయటకు వ్యాపించాయి. దీంతో ఏం జరిగిందో తెలియక గ్రామస్తులు ఆందోళన కు గురయ్యారు. అక్కడకు వెళ్లి పరిశీలించగా.. చెట్టు తొర్రలో నిప్పంటుకోవడంతో పొగలు వస్తున్నాయని గ్రహించారు. ఫైర్ సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో వాళ్లు వచ్చి మంటలను ఆర్పడంతో గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు.

నిబంధనలు పాటించకపోతే టపాసుల దుకాణాలు సీజ్

పులివెందుల రూరల్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): పులివెందులలో ఏర్పాటు చేసే టపాసుల దుకాణాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించి, నిబంధనలు పాటించని దుకాణాలను సీజ్ చేస్తామని పులివెందుల ఆర్డీఓ చిన్నయ్య హెచ్చరించారు. శుక్రవారం స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో లాటరీ ద్వారా దుకాణాలను కేటాయింపు కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆర్డీఓ మాట్లాడుతూ పులివెందుల పట్టణంలో 37 మంది టపాసుల విక్రయాలకు దరఖాస్తు చేసుకున్నారన్నారు. లైసెన్స, విద్యుత్, ఫైర్, రెవెన్యూ, పోలీస్ తదితర శాఖల పరిశీలన అనంతరం 28 మంది అర్హులుగా తేలిందన్నారు. వీరికి టెంపరరీ లైసెన్స్ ఇచ్చి లాటరీ పద్ధతి ద్వారా దుకాణాల ఏర్పాటుకు నెంబర్లు కేటాయించామన్నారు.

చర్చలు విఫలమైతే సమ్మెకు సిద్ధం

- స్ట్రగుల్ కమిటీ నాయకులు
- ఆర్టీపీపీలో నల్లబ్యాడ్జీలతో నిరసన



ఆర్టీపీపీలో నల్లబ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులు, కార్మికులు

ఎర్రగుంట్ల, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ యాజమాన్యాలతో జరుగుతున్న చర్చలు విఫలమైతే జేఏసీతో కలిసి సమ్మెకు సిద్ధమని విద్యుత్ స్ట్రగుల్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్నపూస సుబ్బిరెడ్డి, ఇతర నాయకులు పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇచ్చిన పిలుపుమేరకు శుక్రవారం ఆర్టీపీపీలో కాంట్రాక్టు కార్మికులు, ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని నల్లబ్యాడ్జీలతో మెయిన్ గేటు వద్ద ధర్నా చేశారు. కాంట్రాక్టు కార్మికుల ప్రధాన డిమాండ్ సంస్థలో విలీనం, సమాన పనికి సమాన వేతనం, ఉద్యోగుల పెండింగ్ డీఏలు, అన్ లిమిటెడ్ మెడికల్ పాలసీ విషయంలో మొండివైఖరి విడనాడాలని స్ట్రగుల్ కమిటీతో చర్చలు జరపాలన్నారు. విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్టు కార్మికులను రెగ్యులర్ చేయాలన్నది న్యాయమైన చిరకాల కోరిక అన్నారు. థర్డ్ పార్టీ కాంట్రాక్టు వ్యవస్థను తొలగించి యాజమాన్యమే డైరెక్ట్‌గా కార్మికులకు వేతనాలు చెల్లించాలన్నారు. దీంతో ప్రైవేటు కాంట్రాక్టర్లకు చెల్లించే సూపర్‌వైజర్ చార్జీలు, పన్నుల రూపంలో విద్యుత్ సంస్థలకు రూ.192కోట్లు ఆదా అవుతుందన్నారు. విద్యుత్ యాజమాన్యాలు ఆదిశగా ఆలోచించడం లేదన్నారు. తెలంగాణాలో విద్యుత్ కాంట్రాక్టు కార్మి కులను సంస్థలో విలీనం చేసుకుని పేస్కేల్స్ ఇస్తున్నారని, అక్కడలేని అభ్యంతరాలు న్యాయపరమైన చిక్కులు ఏపీలో మాత్రం ఎందుకొస్తాయని ప్రశ్నించారు. పీఆర్సీ అమలు చేయడంలో కూడా కాంట్రాక్టు కార్మికులకు భారీగా నష్టం జరుగుతోందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, విద్యుత్ యాజమాన్యాలు కార్మికుల విషయంలో ఆలోచించి న్యాయం చేయాలన్నారు. కార్యక్రమంలో వెంకటస్వామి, హరిఓబుళరెడ్డి, వి.గంగయ్య, చంద్రశేఖర్, డి.పుల్లారెడ్డి, జేఆర్‌మోహన్,అబ్దుల్‌హమీద్, వెంకటరమణ, రాజు, ప్రసాద్‌లు పాల్గొన్నారు.

కోతమిల్లుల నిర్వహణపై విజిలెన్స్


కోతమిల్లులో పరిశీలన చేస్తున్న అటవీశాఖ విజిలెన్స్ అధికారులు

ప్రొద్దుటూరు రూరల్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): ప్రొద్దుటూరులోని కోత మిల్లుల నిర్వహణ తీరుపై అటవీశాఖ విజిలెన్స్ అధికారులు విచారణ చేపట్టారు. ఫారెస్టు విజిలెన్స్ డీఎఫ్ఓ ధర్మరక్షిత్ ఆధ్వర్యంలో రెండు రోజులుగా కోత మిల్లులలో ముమ్మర తనిఖీలు నిర్వహించారు. శుక్రవారం స్థానిక ఏకోపార్కులో జరుగుతున్న నగరవనం పనులను పరిశీలించారు. నిబంధనలకు విరుద్ధంగా పట్టణంలో స్వామిల్లులు నిర్వహిస్తున్నారని ఫిర్యాదులు అందడంతో వాటిని పరిశీలించారు. రిజర్వు ఫారెస్టుకు సమీపంలోస్వామిల్లులు ఉండకూడదన్నారు. మిల్లుల యజమానులతో మాట్లాడి లైసెన్సులు, ఇతర రికార్డులను పరిశీలించారు. అనుమతులు లేనివాటికి తగిన ఆదేశాలు జారీ చేసి లైసెన్సులు రెన్యువల్ చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎఫ్ఆర్‌వో హేమాంజలి, తదితరులు పాల్గొన్నారు.

నూతన విజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలి


సర్వజ్ఞ 2కె25 వర్క్‌షాప్‌లో విద్యార్థులు

పులివెందుల రూరల్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): నూతన ఒరవడితో కూడిన విజ్ఞానాన్ని విద్యార్థులు అందిపుచ్చుకొని భవిష్యత్తులో ఉన్నత ఉద్యోగాలు పొందాలని జేఎన్టీయూ కళాశాల ప్రిన్సిపాల్ విష్ణువర్దన్ అన్నారు. శుక్రవారం స్థానిక జేఎన్టీయూ కళాశాలలో సర్వజ్ఞ 2కె25 కార్యక్రమంలో భాగంగా ప్రాజెక్ట్ ఎక్స్‌పో, కోడింగ్ చాలెంజెస్ టెక్ మేమ్‌తో పాటు జనరేటివ్ ఏఐ మరియు ఫుల్‌స్టాక్ వర్క్‌షాప్ నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్రంలోని వివిధ ఇంజనీరింగ్ కళాశాలల విద్యార్థినీ విద్యార్థులు, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శేషమహేశ్వరమ్మ, కార్యక్రమ కన్వీనర్ మురళి, కోఆర్డినేటర్లు మహీంద్రరెడ్డి, ముని లావణ్య పాల్గొన్నారు.

డాక్టర్ శ్రీనితకు ఉత్తమ అవార్డు



వైవీయూ వీసీ బి.రాజశేఖర్ చేతులమీదుగా అవార్డు అందుకుంటున్న శ్రీనిత

పులివెందుల రూరల్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): పులివెందులలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో విధులు నిర్వహిస్తున్న డాక్టర్ శ్రీనిత ఉత్తమ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ అవార్డు అందుకున్నారు. యోగివేమన విశ్వవిద్యాలయంలో వైస్‌చాన్సలర్ బి.రాజశేఖర్ చేతులమీదుగా ప్రశంసాపత్రం, మెమెంటో అందించి ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా డాక్టర్ శ్రీనిత మాట్లా డుతూ ఈ అవార్డుతో తన బాధ్యత మరింత పెరిగిందన్నారు. వైవీయూ రిజిస్ట్రార్ పి.పద్మ, వైవీయూ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ శ్రీనివాస్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ వెంకటరామిరెడ్డి, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సి పాల్ డాక్టర్ బి.శ్రీనివాసులు, కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర బృందం అభినందించారు.

ఎయిడ్స్ మహమ్మారిని తరిమికొడదాం

రామాపురం, అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఎయిడ్స్ మహమ్మారిని తరిమికొడదామని ప్రజా చైతన్య సేవా సంఘం ప్రాజెక్టు మేనేజర్ విజయలక్ష్మి, సుహాసినీలు పిలుపునిచ్చారు. మండలంలోని ఆదర్శ పాఠశాలలో కస్తూర్బా పాఠశాలలో శుక్రవారం ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో ప్రజాచైతన్య సేవా సంఘం ఎయిడ్స్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసదస్సునుద్దేశించి వారు మాట్లాడుతూ అన్నిశాఖల అధికారులు విద్యార్థినీ, విద్యార్థులు ఎయిడ్స్ మహమ్మారి నివారణకు ప్రజలను చైతన్యవంతులను చేయాలని కోరారు. ప్రిన్సిపాల్ శ్యామలాదేవి, పుష్పలత, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

బోద కొట్టం దగ్ధం

మైదుకూరు అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గంజికుంట ఎస్సీ కాలనీలో శుక్రవారం రాత్రి ప్రమాదవశాత్తు జరిగిన అగ్ని ప్రమాదంలో బీంగాళ్ల చెండ్రాయుడుకు చెందిన బోదకొట్టం దగ్ధం అయ్యింది. భయంతో కుటుంబ సభ్యులు బయటకు పరుగులు తీసి మైదుకూరు ఫైర్‌స్టేషన్‌కు సమాచారం ఇచ్చారు. హుటాహుటిన ఫైర్ అధికారులు వచ్చి మంటలను ఆర్పారు. ప్రమాదంలో ఇంటిలోని సామగ్రి కాలిపోయిందని, ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు కోరారు.

ఉల్లి పంట దున్నేశారు..


ఉల్లి పంటను రోటోవేటర్‌తో దున్నేస్తున్న రైతు

ముద్దనూరు అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): కోతకు వచ్చిన ఉల్లి పంటకు గిట్టుబాటు ధర లేక పోవడంతో రైతులు పంటను పొలంలోనే పశువులకు, గొర్రెలకు వదిలేస్తున్నారు. చింతకుంట గ్రామంలో ఓ రైతు శుక్రవారం పంటను రోటోవేటర్‌తో దున్నేశాడు. వివరాల్లోకి వెళితే... మండలంలో దాదాపు 950 ఎకరాల్లో ఉల్లి పంటసాగు చేశారు. పంట చేతి కొచ్చిన సమయంలో గిట్టుబాటు ధర లేదు. క్వింటా రూ.400 మాత్రమే ధర పలుకుతోంది. ఇక కోత సమయంలో వర్షాలు పడుతుండటంతో రైతుల్లో ఆశలు సన్నగిల్లాయి. కూలీల ఖర్చులు కూడా రావని చాలా మంది రైతులు పంటను పొలంలోనే పశువులకు వదిలేశారు. ఈ నేపథ్యంలో చింతకుంట గ్రామానికి చెందిన నాగిరెడ్డి అనే రైతు 5 ఎకరాల్లో సాగు చేసిన ఉల్లి పంటను రోటోవేటర్‌తో దున్నివేశాడు. పంటసాగుకు ఎకరాకు దాదాపు రూ.40వేలు ఖర్చు అయ్యిందన్నారు. ప్రభుత్వం నష్టపోయిన ఉల్లి రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు. కాగా, ఉల్లికి గిట్టుబాటు ధర లేదని ఉన్నతాధికారుల దృష్టి తీసుకెళ్లామని, ఈ క్రాప్ చేసుకున్న రైతులకు హెక్టారుకు రూ.50వేలు ఇన్‌పుట్ సబ్సిడీ వచ్చే అవకాశం ఉందని ముద్దనూరు ఉద్యానశాఖాధికారి మల్లేశ్వరరెడ్డి తెలిపారు.

మహిళ మృతికి కారణమైన క్లినిక్ సీజ్



సీజ్ చేసిన ఎంవీఆర్ మెడికల్ స్టోర్ క్లీనికల్ ల్యాబ్

మైదుకూరు అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): మైదుకూరు పట్టణంలో అనుమతులు లేకుండా మెడికల్ స్టోర్‌లో క్లినిక్‌ను నిర్వహిస్తూ మహిళ మృతికి కారణమైన ఎంవీఆర్ ఆర్ఎంపీ కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు సీజ్ చేశారు. శుక్రవారం జిల్లా వైద్యాధికారి భారతి ఆర్ఎంపీ కేంద్రంలో తనిఖీలు చేపట్టి చర్యలు చేపట్టారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా చాలా మంది మందుల దుకాణాలలో ఆర్ఎంపీ కేంద్రాలను ఏర్పాటు చేసుకొని వైద్యం చేస్తున్నారన్నారు. అటువంటి మెడికల్ స్టోర్లు, క్లీనిక్‌లు, క్లీనికల్‌ల్యాబ్‌లు, ఆర్ఎంపీ కేంద్రాలపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మెడికల్ స్టోర్‌లను యజ మానులు కాకుండా ఇతర వ్యక్తులు నిర్వహిస్తే డ్రగ్ నియంత్రణ అధికారులు చర్యలు తీసుకుంటారన్నారు. అనుమతులు ఉన్న ప్రైవేటు ఆసుపత్రులలో ఎంబీబీఎస్ అర్హత ఉన్న డాక్టర్లు అఫిడవిట్ ద్వారా సూచించిన సమయంలో వైద్యం అందించవచ్చని తెలిపారు. ప్రజలు అర్హత ఉన్న వైద్యుల వద్ద, ప్రభుత్వ ఆసుపత్రులలో మాత్రమే చికిత్స చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ మల్లేష్, మెడికల్ ఆఫీసర్ అయేషా, జిల్లా అధికారులు, సూపర్‌వైజర్లు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

7న జిల్లాలో హాకీ ఉత్సవాలు

కడప స్పోర్ట్స్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): భారతదేశంలో హాకీ ఇండియా అసోసియేషన్ స్థాపించి వందేళ్లు పూర్తి అవుతున్న సందర్భంగా.. హాకీ ఇండియా శత జయంతి ఉత్సవాలను నవంబరు 7న జిల్లాలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు జిల్లా హాకీ సంఘం అధ్యక్షుడు జె.రవి, కార్యదర్శి శేఖర్ తెలిపారు. శుక్రవారం స్థానిక డీఎస్ఏ స్టేడియంలో కడప హాకీ సంఘం సభ్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించి మాట్లాడారు. శత జయంతి ఉత్సవాలు భారతదేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్నారని, అందులో భాగంగా ఏపీ రాష్ట్ర హాకీ అసోసియేషన్ ఆదేశాల మేరకు నవంబరు 7న జిల్లాలో ఉత్సవాలు ఘనంగా జరిపేందుకు తీర్మానించామన్నారు. ఈ మేరకు పురుషులు, మహిళలకు హాకీ పోటీలు నిర్వహిస్తామని, సీనియర్ క్రీడాకారులకు సన్మాన కార్యక్రమం ఉంటుందని తెలిపారు.

చిత్రజ్యోతి
★ SINCE 1965 ★

పంచాయతీ సెక్రటరీ



వింటేజ్ కపుల్ శివాజీ, లయ మరోసారి కలసి నటిస్తున్న చిత్రం నిర్మాణదశలో ఉంది. ఈటీవీ విన్‌తో కలసి శివాజీ నిర్మిస్తున్న ఈ చిత్రంలో ఆయన పంచాయతీ సెక్రటరీ శ్రీరామ్‌గా నటిస్తున్నారు. దీపావళి పండగ సందర్భంగా ఈ చిత్రం నుంచి శివాజీ లుక్ విడుదల చేశారు. తన కుటుంబంతో కలసి దీపావళి పండగ సెలబ్రేట్ చేసుకోవడానికి పటాసులు తీసుకెళుతున్న లుక్ అది. అన్యాయాన్ని సహించని వ్యక్తిగా, నిజాయతీపరుడిగా శివాజీ ఇందులో నటిస్తున్నారు. భార్యాబిడ్డలే అతని ప్రపంచం, వాళ్ల కోసం ప్రాణాలు ఇవ్వడానికైనా వెనుకాడని వ్యక్తి పాత్రలో శివాజీ అభినయం ఆసక్తికరంగా ఉంటుందని దర్శకుడు సుధీర్ శ్రీరామ్ చెప్పారు. చిత్రం టైటిల్, ఇతర విశేషాలు త్వరలో వెల్లడిస్తామన్నారు. అలీ, ధనరాజ్, ప్రిన్స్, జబర్దస్త్ ఇమ్మాన్యుయేల్ తదితరులు ఈ చిత్రంలో నటిస్తున్నారు.

వంద శాతం హిట్ కొడతాం



సుధీర్ బాబు

సుధీర్ బాబు ప్రధాన పాత్రధారునిగా దర్శకద్వయం వెంకటేశ్ కల్యాణ్, అభిషేక్ జైస్వాల్ తెరకెక్కిస్తోన్న చిత్రం 'జటాధర'. ఈ సినిమా ద్వారా బాలీవుడ్ నటి సోనాక్షి సిన్హా తెలుగు తెరకు పరిచయం అవుతున్నారు. జీ స్టూడియోస్, ప్రేరణ అరోరా సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఇప్పటికే మేకర్స్ రిలీజ్ చేసిన టీజర్‌కు మంచి స్పందన లభిస్తోంది. తాజాగా ప్రిన్స్ మహేశ్‌బాబు సోషల్ మీడియా వేదికగా ట్రైలర్ రిలీజ్ చేశారు. ట్రైలర్‌లో భూత పిశాచాలు, శాపగ్రస్త ఆలయాలు, ఆధ్యాత్మిక యుద్ధాలను కళ్ల తిప్పుకోలేని విధంగా చూపించారు. సుధీర్ బాబు నేలపై ఉన్న రక్తం తాగుతూ తపస్సులోకి వెళ్లే సన్నివేశం ఒళ్లు జలదరింపజేస్తుంది. భయానక సన్నివేశాలతో పాటు భారతీయ పురాణ వైభవాన్ని కూడా అద్భుతంగా తెరకెక్కించారు. అనంతరం నిర్వహించిన వేడుకలో హీరో సుధీర్ బాబు మాట్లాడుతూ 'ఈ సినిమాలో అద్భుతమైన కథ ఉంది. అంతకు మించిన భావోద్వేగాలుంటాయి. ధన పిశాచి పాత్రలో సోనాక్షి సిన్హా అదరగొట్టారు. ప్రేక్షకుల డబ్బులకు విలువ ఇచ్చినప్పుడు సినిమా వంద శాతం విజయం సాధిస్తుంది. 'జటాధర' కూడా వంద శాతం హిట్ కొడుతుంది. నవంబరు 7న కుటుంబ సభ్యులందర్నీ సినిమాకు తీసుకెళ్లండి' అని అన్నారు. నటి శిల్పా శిరోద్కర్ మాట్లాడుతూ 'చాలా రోజుల తర్వాత 'జటాధర'తో తెలుగులో నటించడం చాలా ఆనందంగా ఉంది' అని అన్నారు.

సందేశాత్మకం



జాతీయ అవార్డు గ్రహీత నరసింహ నంది దర్శకత్వం వహిస్తున్న చిత్రం 'ప్రభుత్వ సారాయి దుకాణం'. డైవ నరేశ్ గౌడ, పరిగి స్రవంతి మల్లిక్ నిర్మిస్తున్నారు. చిత్రబృందం ఇటీవలే టీజర్ విడుదల కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ సందర్భంగా నిర్మాతలు మాట్లాడుతూ 'మా సినిమా ప్రచార చిత్రాలకు చక్కని స్పందన వచ్చింది. కథానుసారం తెలంగాణ యాసలో కొన్ని పాత్రలు పలికిన సంభాషణలను కొందరు విమర్శించారు, కానీ సినిమా ఎవరినీ కించపరిచేలా ఉండదు. సందేశాత్మకంగా ఉంటుంది' అని చెప్పారు. త్వరలో ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నామని దర్శకుడు తెలిపారు.

విజయం సాధించాం



సిద్ధు జొన్నలగడ్డ

"తెలుసు కదా' సినిమా చేయాలని అనుకున్నప్పుడు నా మనసులో ఒక భయం ఉండేది. ఆ భయం యాక్టర్‌గా కాదు రైటర్‌గా. ప్రతీ సన్నివేశంలో పంచులు లేకుండా ప్రేక్షకుల్ని మెప్పించగలమా అనే సందేహం ఉండేది. ఈ రోజు ఆ భయం పోయింది. థియేటర్ల ఎదుట హౌస్‌ఫుల్ బోర్డులు చూస్తుంటే మేము విజయం సాధించామనే ఆనందం కలిగింది. సినిమాకు అన్ని చోట్ల నుంచి అద్భుతమైన స్పందన వస్తోంది. ఆదరించిన ప్రేక్షకులకు కృతజ్ఞతలు' అని అన్నారు హీరో సిద్ధు జొన్నలగడ్డ. ఆయన కథానాయకుడిగా నీరజ కోన తెరకెక్కించిన చిత్రం 'తెలుసు కదా'. రాశీ ఖన్నా, శ్రీనిధి శెట్టి హీరోయిన్లు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బేనర్‌పై టీజీ విశ్వప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మించారు. ఈ సినిమా శుక్రవారం విడుదలైంది. ఈ సందర్భంగా చిత్రబృందం ప్రెస్ మీట్ నిర్వహించింది. చిత్ర దర్శకురాలు నీరజ కోన మాట్లాడుతూ 'సినిమాకు వస్తున్న స్పందనను చూస్తుంటే చాలా ఎమోషనల్‌గా ఉంది. చిత్ర కథలో మేము కనెక్ట్ అయిన పాయింట్‌తో ప్రేక్షకులు కూడా అంతే అద్భుతంగా కనెక్ట్ అయ్యారు. మా నిర్మాతలు విశ్వ గారు, కృతి గారు, హీరో సిద్ధు, హీరోయిన్లు రాశీ ఖన్నా, శ్రీనిధి శెట్టి, చిత్ర బృందం మొత్తానికి కృతజ్ఞతలు' అని అన్నారు. నటుడు వైవా హర్ష మాట్లాడుతూ 'మా చిత్రాన్ని విజయవంతం చేసిన ప్రేక్షకులకు కృతజ్ఞతలు' అని చెప్పారు.



అనుబంధాలను ఆవిష్కరించే చిత్రం

'నేను నటించే సినిమాలు చాలా బావుంటాయి అనే ఇమేజ్‌ను ప్రేక్షకుల దగ్గర తెచ్చుకోవాలనేదే నా ప్రయత్నం. అది 'కె-ర్యాంప్' చిత్రంతో పూర్తిగా నెరవేరుతుందనే నమ్మకం ఉంది. కుటుంబ అనుబంధాలను తెరపై గొప్పగా ఆవిష్కరించే చిత్రమిది' అని కిరణ్ అబ్బవరం అన్నారు. ఆయన కథానాయకుడిగా జైన్స్ నాని దర్శకత్వం వహించిన చిత్రం 'కె-ర్యాంప్'. రాజేశ్ దండా, శివ బొమ్మక్ నిర్మించారు. నేడు ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకొస్తోంది. ఈ సందర్భంగా శుక్రవారం చిత్రబృందం మీడియాతో ముచ్చటించింది. జైన్స్ నాని మాట్లాడుతూ 'మా సినిమాపై ప్రేక్షకుల్లో ఇప్పటికే ప్రచార చిత్రాలతో మంచి ఆసక్తి ఏర్పడింది. ఈ సినిమాలో డైలాగ్స్ ప్రేక్షకులకు బాగా నచ్చాయి. వాటిని ప్రేక్షకులు చెబుతుంటే చాలా సంతోషంగా అనిపించింది. ప్రథమార్ధంలో ప్రేమకథ, ద్వితీయార్ధంలో కుటుంబ అనుబంధాలు, భావోద్వేగాలు ప్రేక్షకులను అమితంగా ఆకట్టుకుంటాయి' అని చెప్పారు.

వ్యాసరచనలో విద్యార్థిని ప్రతిభ


● అభినందించిన కలెక్టర్ నిశాంత్‌కుమార్



నవ్యలతకు బహుమతిని అందజేస్తున్న కలెక్టర్

సుండుపల్లె, అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా బాలికల హక్కులను కాపాడటం, గర్భాశయ నిషేధ చట్టంపై జిల్లా కేంద్రంలో నిర్వహించిన జిల్లా స్థాయి వ్యాసరచన పోటీల్లో సుండుపల్లె జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని నవ్యలతకు మొదటి బహుమతి వచ్చినట్లు మండల విద్యాశాఖ అధికారులు వెంకటేశ్‌నాయక్, రవీంద్రనాయక్‌లు తెలిపారు. ఈ సందర్భంగా మొదటి బహుమతి వచ్చిన విద్యార్థినికి కలెక్టర్ నిశాంత్ కుమార్ ప్రోత్సాహక బహుమతిని అందజేసి అభినందించారు. అనంతరం మండలంలోని ప్రభుత్వ బడుల్లో చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థుల ఆవశ్యకతను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.

రైల్వేకోడూరులో కంచి పీఠాధిపతి



భక్తులకు ఆశీర్వాదం ఇస్తున్న పీఠాధిపతి

రైల్వేకోడూరు, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): మండలంలోని సూరపురాజుపల్లెలో కోదండరామాలయ సంప్రోక్షణ, మహా కుంభాభిషేకం కార్యక్రమంలో పాల్గొనేందుకు కంచికామకోటి పీఠాధిపతి విజయేంద్రసరస్వతి గురువారం సాయంత్రం సూరపురాజుపల్లెకు చేరుకున్నారు. రాత్రి సూరపురాజు శివరామరాజు ఇంట్లో బస చేశారు శుక్రవారం ఆయన కోదండరామాలయ మహా కుంభాభిషేకం పూజలు, హోమాలు నిర్వహించారు. ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, రైతుల పాడిపంటలు అభివృద్ధి చెందాలని, భక్తులకు దీవెనలు ఇచ్చారు. ప్రతి ఒక్కరిలోనూ ఆధ్యాత్మిక చింతన ఉంటే భక్తిభావం పెరుగుతుందన్నారు. ఈ పూజల్లో కళ్యాణ్ దాస్ పాల్గొన్నారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

కలకడ, అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): బాలయ్యగారిపల్లె పంచాయతీ పరిధిలోని ఝరికోన నీటిలో వ్యక్తి మృతదేహం లభ్యమైనట్లు హెడ్‌కానిస్టేబుల్ ముజీబ్‌అహ్మద్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు.. మృతి చెందిన వ్యక్తి వయస్సు 45సంవత్సరాలు ఉంటుందని, మృతి చెంది రెండు రోజులకుపైగా కావడంతో ఆనవాళ్లు లభ్యం కాలేదన్నారు. మృతుడు ఫుల్ హ్యాండ్స్ లైట్ గ్రీన్, పసుపు రంగు చొక్కా ధరించినట్లు తెలిపారు. దురదృష్టవశాత్తు కాలు జారి నీటిలో మునిగి ప్రాణాలు కోల్పోయాడా...?లేక మరేదైనా ప్రమాదంలో మృతి చెందాడా అన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు హెచ్‌సీ తెలిపారు.

హౌసింగ్ అధికారులపై చర్యలకు సిద్ధం

● నోటీసులు జారీ చేసిన ప్రభుత్వం

కలికిరి, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): జిల్లా హౌసింగ్ శాఖలో ప్రస్తుతం సస్పెన్షన్‌లో వున్న ఇద్దరు అధికారలపై తుది చర్యలు తీసుకొనేందుకు ప్రభుత్వం సమాయత్తమైంది. ఇందు కనువుగా వారిద్దరిపై నమోదైన అభియోగాలు స్పష్టమైన సాక్ష్యాధారాలతో రుజువైన నేపథ్యంలో తదుపరి చర్యల కోసం ఇరువురికీ శుక్రవారం ప్రభుత్వం నోటీసులు జారీ చేసింది. అన్నమయ్య జిల్లా ఇన్‌చార్జి హౌసింగ్ అధికారిగా వున్న ఎక్జిక్యూటివ్ ఇంజినీరు బి.సాంబశివయ్య, పీలేరు ఇన్‌చార్జి ఈఈగా వున్న రాయచోటి డీఈఈ బుక్యా గోపాల్ నాయక్‌లను పలు ఆరోపణలపై జూలై 14న ప్రభుత్వం సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. ఇప్పటికీ ఈ ఇద్దరూ సస్పెన్షన్‌లో వున్న నేపథ్యంలో తాజాగా ఇరువురిపై నమోదైన అభియోగాల్లో సాక్ష్యాధారాలున్న కారణంగా తదుపరి చర్యలు తీసుకునేందుకు రుజువులను వారి ముందుంచుతూ నోటీసులు జారీ చేసింది. డీఈఈ గోపాల్ నాయక్ తన కింద పనిచేసే ఎ.శ్రీహరి నుంచి రూ.21 వేలు ఫోన్ పే ద్వారా లంచం తీసుకున్నాడని రుజువైంది. అదే విధంగా శ్రీహరి నుంచి మరో రూ.50 లంచంగా తన కంప్యూటర్ ఆపరేటర్ ఫోన్ పే ద్వారా ఈఈ సాంబశివయ్య తీసుకున్నాడనేది రుజువైందని నోటీసులో పేర్కొన్నారు. ఏసీబీ అధికారులు క్షుణ్ణంగా దర్యాప్తు చేసిన అనంతరం పలు సాక్ష్యాధారాలను సేకరించారు. మొత్తం మీద ఈ ఇరువురిపై నమోదైన అవినీతి వ్యవహారాల్లో సాక్షులుగా వర్క్ ఇన్‌స్పెక్టర్ అనగాని శ్రీహరి, ఔట్ సోర్సింగ్ ఏఈ ముద్దన రామమోహన్, రాయచోటి డీఈఈ పూల చంద్రశేఖర్, సుండుపల్లె ఇంజినీరింగ్ అసిస్టెంట్ బి.చంద్రశేఖర్ నాయక్‌లు ప్రధాన సాక్షులుగా నిలిచారని నోటీసులో పేర్కొన్నారు. దీనిపై ఇరువురూ 10 రోజుల్లోగా వివరణలు పంపుకోవాలని ఆదేశించారు. ఆ తరువాత తీసుకోబోయే చర్యలను నిర్ణయించనున్నారు. ఈ మేరకు గృహ నిర్మాణ శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి అజయ్ జైన్ శుక్రవారం ఇరువురికీ వేర్వేరు నోటీసులు జారీ చేశారు.

విద్యార్థులకు సైన్స్ సెమినార్లు ఉపయోగకరం

● జిల్లా ఉప విద్యాశాఖ అధికారి నాగయ్య



విజేతలకు బహుమతులు అందిస్తున్న దృశ్యం

రాయచోటిటౌన్, అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): విద్యార్థుల్లో శాస్త్రీయ పోకడలపై అవగాహన పెంపొందించేందుకు సైన్స్ సెమినార్లు ఎంతగానో ఉపయోగపడతాయని జిల్లా ఉప విద్యాశాఖ అధికారి లంకయ్యగారి నాగయ్య తెలిపారు. శుక్రవారం పట్టణంలోని డైట్ కళాశాలలో జిల్లా సైన్స్ అధికారి మార్ల ఓబుల్‌రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా స్థాయి సైన్స్ సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఉప విద్యాశాఖ అధికారి నాగయ్య మాట్లాడుతూ క్వాంటం యుగం ప్రారంభం, బలాలు, బలహీనతలు అను అంశాన్ని విద్యార్థులు చక్కగా అవగాహన చేసుకుని సెమినార్‌లో వివరించారన్నారు. ఇలాంటి సెమినార్లు విద్యార్థుల్లో విమర్శనాత్మక ఆలోచనలను, కమ్యూనికేషన్ నైపుణ్యాలను పెంపొందిస్తాయన్నారు. నేషనల్ కౌన్సిల్ ఆఫ్ సైన్స్ మ్యూజియం, భారత ప్రభుత్వ సాంస్కృతిక మంత్రిత్వశాఖ సహకారంతో ఆంధ్రప్రదేశ్ పాఠశాల విద్యాశాఖ ఆదేశాలతో జిల్లా స్థాయి సైన్స్ సెమినార్ నిర్వహించామన్నారు. జిల్లా లోని వివిధ పాఠశాలల నుంచి పాల్గొన్న విద్యార్థులను ప్రజెంటేషన్, వైవా, ఆప్టిట్యూడ్ టెస్ట్ ద్వారా పరీక్షించగా సంబేపల్లె మోడల్ స్కూల్‌కు చెందిన బొజ్జ శ్రీవిశ్వనందరెడ్డి మొదటి స్థానంలోనూ, వాల్మీకిపురం జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల విద్యార్థిని షాహీన్‌తాజ్ ద్వితీయ స్థానంలో నిలిచి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారని తెలిపారు. వీరు శనివారం విజయవాడలో నిర్వహించే రాష్ట్ర స్థాయి సెమినార్‌లో పాల్గొంటారన్నారు. ఇంజనీరింగ్ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్లు కరుణాకర్, రెడ్డెయ్య న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారన్నారు. ఈ కార్యక్రమంలో ఓపెన్ స్కూల్ జిల్లా కోఆర్డినేటర్ కొండూరు శ్రీనివాసరాజు, డైట్ ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ మడితాటి నరసింహా రెడ్డి, జిల్లా సైన్స్ అధికారి మార్ల ఓబుల్‌రెడ్డి, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ దిలీప్‌కుమార్, ఆప్ కాస్ట్ కోఆర్డినేటర్ రవిశంకర్‌రెడ్డి, ఎన్జీసీ కోఆర్డి నేటర్ శివలక్ష్మి, రీసోర్స్‌పర్సన్ రంజిత్, హేమంత్ కుమార్, గైడ్ టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

నిందితుడిపై పోక్సో కేసు

గాలివీడు, అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): బాలిక గోపిక మృతికి కారకుడైన శీలం దేవేంద్రపై పోక్సో కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ రామకృష్ణ తెలిపారు. ప్రేమ పేరుతో బాలికకు మాయమాటలు చెప్పి, వివిధ రకాలుగా వేధింపులకు గురి చేసి ఆత్మహత్య చేసుకునే విధంగా ప్రేరేపించిన దేవేందర్‌పై పోక్సోతో పాటు, పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. నిందితుడు కోర్టులో లొంగిపోయి జైల్లో ఉన్నాడని త్వరలో కేసు విచారణ నిమిత్తం కస్టడీలోకి తీసుకోవడానికి కోర్టులో పిటిషన్ వేశామని తెలిపారు.

లారీలు ఢీ : నలుగురికి తీవ్రగాయాలు



ఢీకొని దెబ్బతిన్న లారీలు

ములకలచెరువు, అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): ముంబై-చెన్నై జాతీయ రహదారిలోని పెద్దపాళ్యం ఫ్లైఓవర్‌పై శుక్రవారం తెల్లవారుజామున రెండు లారీలు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. మండలంలోని పెద్దపాళ్యం వద్దనున్న ఫ్లైఓవర్‌పై టమోటా క్రేట్లు తీసుకొస్తున్న లారీ, ఐరన్‌లోడుతో వెళ్తున్న మరో లారీ ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో పులిచెర్ల, తమిళనాడు రాష్ట్రానికి చెందిన లారీ డ్రైవర్లు మురళీకృష్ణ, రామ్మూర్తితో పాటు మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. సంఘటనా స్థలాన్ని పోలీసులు పరిశీలించి గాయపడిన వారిని చికిత్స నిమిత్తం స్థానిక ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

ఇద్దరు ఎర్రచందనం స్మగ్లర్లకు జైలు శిక్ష

● ఐదేళ్లు కఠిన కారాగార శిక్ష.. ఒక్కొక్కరికి రూ.3లక్షల జరిమానా

● ములకలచెరువు కేసులో తిరుపతి జిల్లా కోర్టు తీర్పు



శిక్షపడ్డ నిందితులతో ములకలచెరువు పోలీసులు

ములకలచెరువు, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): ములకలచెరువు మండలంలో పట్టుబడ్డ ఎర్రచందనం కేసులో నిందితులైన ఇద్దరిపై నేరం రుజువు కావడంతో శుక్రవారం జైలు శిక్షతో పాటు జరిమానా విధిస్తూ తిరుపతి ఆర్ఎస్ఎస్ ఏడీజే కోర్టు కీలక తీర్పు వెలువరించింది. 2019లో ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తున్న కర్ణాటక రాష్ట్రం కోలార్ జిల్లాకు చెందిన నారాయణప్ప శివకుమార్(27), సుబ్రమణ్యం మంజునాథ్(27)లను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ కేసుకు సంబంధించి తిరుపతి జిల్లా ఆర్ఎస్ఎస్ ఏడీజే కోర్టులో వాదనలు జరిగాయి. ఇద్దరిపై నేరం రుజువు కావడంతో ఒకొక్కరికి ఐదేళ్ల పాటు కఠిన కారాగార శిక్ష, రూ.3లక్షల చొప్పున జరిమానా విధిస్తూ న్యాయమూర్తి నరసింహమూర్తి తీర్పు చెప్పారు. జరిమానా చెల్లించకపోతే అదనంగా ఆరు నెలలు జైలు శిక్ష ఉంటుందని తీర్పునిచ్చారు. ఎర్రచందనం పట్టుకోవడంతో పాటు కేసు విచారణ, పర్యవేక్షణ, కోర్టు లైజనింగ్‌లో అద్భుత కృషి చేసిన డీఎస్పీ మహేంద్ర, సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐలు రామకృష్ణ, నరసింహుడు, హెడ్‌కానిస్టేబుల్ గణేష్‌లను ఎస్పీ అభినందించారు.

బాధ్యతాయుతంగా పనిచేయండి : జడ్పీ సీఈవో



మాట్లాడుతున్న జడ్పీసీఈవో రవికుమార్ నాయుడు

పెద్దమండ్యం, అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): గ్రామాల అభివృద్ధి కోసం సమష్టిగా, బాధ్యతాయుతంగా పనిచేయాలని చిత్తూరు జడ్పీ సీఈవో రవికుమార్ నాయుడు తెలిపారు. శుక్రవారం ఆయన పెద్దమండ్యం మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా మండల కేంద్రమైన పెద్దమండ్యంలోని జడ్పీ హైస్కూల్‌లో ఇటీవల కురిసిన వర్షాలకు కూలిపోయిన ప్రహరీ గోడలను పరిశీలించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో పలు అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి పనులకు మంజూరైన నిధులను సకాలంలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. వర్షాల ధాటికి దెబ్బతిన్న చెరువులు, రోడ్లకు సంబంధించిన నివేదికలను సిద్ధం చేయాలన్నారు. అలాగే మండలానికి కావాల్సిన అభివృద్ధి పనుల ప్రణాళికలు కూడా పంపించాలన్నారు. తర్వాత కూటమి నేతలతో మాట్లాడారు. గ్రామాల్లో జరుగుతున్న పలు అభివృద్ధి పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీధర్‌రావు, ఏపీవో సురేంద్ర, ఏపీఎం నరసింహులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

డాక్టర్ శ్రీలతకు ఉత్తమ గైనకాలజిస్ట్ అవార్డు



కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న డాక్టర్ శ్రీలత

పీలేరు రూరల్, అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): పీలేరు ప్రభుత్వ ఆసుపత్రిలో పని చేస్తున్న సీనియర్ డాక్టర్ శ్రీలత ఉత్తమ గైనకాలజిస్ట్ అవార్డును కలెక్టర్ నిశాంత్‌కుమార్ చేతుల మీదుగా అందుకున్నారు. శుక్రవారం ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా వైద్య, ఆరోగ్య కుటుంబ సంక్షేమ కార్యక్రమాల్లో ఉత్తమ సేవలు అందించినందుకు గాను ఈ అవార్డు ఇచ్చారు. కార్యక్రమంలో డీఐవో ఉషాశ్రీ, డీఎంఅండ్‌హెచ్‌వో లక్ష్మీనరసయ్య, డీఈఎంవో దేవశిరోమణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీలతను పీలేరు ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ చంద్రశేఖర్, వైద్యులు, సిబ్బంది అభినందించారు.

విభజన హామీలు అమలు చేయాలి

మదనపల్లె అర్బన్, అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): రాయలసీమ అభివృద్ధి చెందాలంటే విభజన చట్టంలోని హామీలను అమలు చేయాలని కాంగ్రెస్ పార్టీ మైనార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ ఎస్కే బాషా డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వెనబడిన జిల్లాలకు ఇస్తామన్న నిధులు వెంటనే విడుదల చేయాలన్నారు. రాష్ట్రం విడిపోయి దశాబ్దాలు అవుతున్న విభజన హామీలు అమలు చేయడంలో ఎన్డీఏ ప్రభుత్వం మొండిచెయ్యి చూపిందన్నారు. జీఎస్టీ సామాన్యులకు అందేలా అమలు చేయాలని డిమాండు చేశారు.

కఠినంగా శిక్షించాలి

● సుప్రీంకోర్టు జస్టిస్ గవాయిపై దాడి చేసిన వారిపై కేసు నమోదు చేయాలి ● ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ డిమాండు ● నిరసన ర్యాలీలు, ఆందోళనలు



పీలేరులో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన ర్యాలీ

పీలేరు రూరల్, అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బీఆర్ గవాయిపై ఈనెల 6వ తేదీన దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి గండికోట వెంకటేశ్, వీహెచ్‌సీఎస్ పీలేరు ఇన్‌చార్జి రామ్మోహన్‌రెడ్డి డిమాండు చేశారు. శుక్రవారం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు పీలేరులో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, వీహెచ్‌ఎస్ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ, తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై దాడి చేయడం అమానుషమన్నారు. ప్రధాన న్యాయమూర్తిపై దాడి చేయడమంటే పార్లమెంట్, దేశ న్యాయ వ్యవస్థపై దాడి చేయడమేనన్నారు. అనంతరం డిప్యూటీ తహశీల్దార్ ప్రసాద్‌కు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఆర్.వెంకట్రమణ, మురళి, డి.వెంకట్రమణ, జానీ, రవీంద్ర, చరణ్‌కుమార్, అన్నవరం, పవన్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ నేతల నిరసన

కలకడ, అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): ఈనెల 6వ తేదీన సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి బీఆర్ గవాయ్‌పై జరిగిన దాడిని ఖండిస్తూ ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ ఆధ్వర్యంలో శుక్రవారం తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. అనంతరం తహసీల్దార్ మహేశ్వరిబాయికి వినతిపత్రం అందజేసి బస్టాండు వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో వెంకటేశ్, శ్రీనివాసులు, రమణ, హరినాథ్, రెడ్డెయ్య పాల్గొన్నారు.

గుర్రంకొండలో..

గుర్రంకొండ, అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్‌పై దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని ఎమ్మార్పీఎస్ నేతలు శుక్రవారం తహశీల్దార్ లక్ష్మీప్రసన్నకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ న్యాయ వ్యవస్థపై దాడి చేసిన నిందితులను కఠినంగా శిక్షించి, భవిష్యత్‌లో ఎవరు దాడికి యత్నించకుండా చూడాలని కోరారు. కార్యక్రమంలో నేతలు ప్రసాద్, రెడ్డిఆంజి, వెంకటరమణ, రెడ్డెప్ప, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

పెద్దతిప్పసముద్రంలో..

పెద్దతిప్పసముద్రం, అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): ఢిల్లీలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్‌పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని ఎమ్మార్పీఎస్ నాయకులు కోరారు. ఈ మేరకు వారు శుక్రవారం తహసీల్దార్ శ్రీరాములు నాయక్‌కు వినతిపత్రం అందించారు. ఉన్నత స్థానంలో ఉన్న ఓ దళిత కులానికి చెందిన జడ్జిపై జరిగిన దాడిని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ విషయంపై న్యాయం జరిగే వరకు పోరాటాలు చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మబ్బు రామచంద్ర, ఎంఎస్పీ మండల అధ్యక్షుడు వెంకట్, సీనియర్ నాయకులు రామప్ప (పెద్దోడు), టి.సదుం వెంకటప్ప, రామచంద్ర, నారాయణస్వామి, సికిందర్, ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ అనుబంధ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ములకలచెరువులో..

ములకలచెరువు, అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట శుక్రవారం ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నాయకులు నిరసన తెలిపారు. సుప్రీంకోర్టు న్యాయస్థానం న్యాయమూర్తి బీఆర్ గవాయిపై దాడిని ఖండిస్తూ నిందితుడిని అరెస్టు చేయాలని ఆందోళన చేశారు. అనంతరం తహసీల్దార్ ప్రదీప్‌కు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ అధ్యక్షుడు ప్రతాప్‌కుమార్, ఇన్‌చార్జి తిరుపాల్, మండల అధ్యక్షుడు మల్లికార్జున, ఎంఎస్పీ మండల అధ్యక్షుడు విజయ్‌కుమార్, నాయకులు తుడుం శ్రీరాములు, కృష్ణప్ప, తోపు రమణ, పెద్ద ఆంజనేయులు, హరిబాబు, నరసింహులు, రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

బి.కొత్తకోటలో..

బి.కొత్తకోట, అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయ్‌పై నిండు న్యాయస్థానంలో దాడి జరగడం అమానుషమని ఎమ్మార్పీయస్ నాయకులు అన్నారు. ప్రభుత్వం ఈ విషయంలో కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండు చేశారు. ఈ మేరకు శుక్రవారం తహశీల్దార్ బావాజాన్‌కు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో నాయకులు భవాని వెంకటేశ్, చౌడప్ప, రమణ, రఘు, హరి, వేణు, వంశీ తదితరులు పాల్గొన్నారు.

రామసముద్రంలో..

రామసముద్రం, అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్‌పై జరిగిన దాడిని ఖండిస్తూ మండలంలోని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, వీహెచ్‌ఎస్, ఎంఎస్ఎఫ్, ఎంవైఎఫ్ నాయకుల ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన తెలిపారు. ఈ మేరకు మండల కేంద్రంలోని అంబేడ్కర్ సర్కిల్ నుండి నల్ల జెండాలతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ రెడ్డెప్పకు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు గంగాధర్, ఎంఎస్పీ సీనియర్ నాయకుడు కొండప్ప, ఎంఎస్పీ మండల అధ్యక్షుడు సుధాకర్, వీహెచ్‌ఎస్ మండల అధ్యక్షుడు విశ్వనాథ్, తదితరులు పాల్గొన్నారు.



పీటీఎం తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు



నిరసన వ్యక్తం చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

సూపర్ జీఎస్టీని సద్వినియోగం చేసుకోవాలి



కిరాణా షాపు వద్ద జీఎస్టీపై అవగాహన కల్పిస్తున్న ఎంపీడీవో

నిమ్మనపల్లి, అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సామాన్య ప్రజలపై భారం పడకుండా జీఎస్టీని తగ్గించారని, ఈ సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో రమేశ్ తెలిపారు. శుక్రవారం సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ ద్వారా తగ్గిన వస్తువుల ధరల నమూనాను ముద్రించి వాటిని ప్రజలకు పంచుతూ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీఎస్టీ తగ్గుదల తర్వాత చాలా రకాల వస్తువుల ధరల్లో మార్పులు వచ్చాయన్నారు. నిత్యవసర సరుకులతో పాటు సిమెంట్, బొమ్మల వస్తువులు, క్రీడాసామగ్రిపై జీఎస్టీ తగ్గించినట్లు తెలిపారు. వ్యాపారస్తులు తగ్గిన వస్తువుల ధరను తగ్గించకుండా విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధి వేతనదారులకు ఈకేవైసీ తప్పనిసరి

నిమ్మనపల్లి, అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): ఉపాధి హామీ పథకంలో జాబ్‌కార్డు కలిగిన ఉపాధి వేతనదారులు తప్పనిసరిగా ఈకేవైసీ చేసుకోవాలని ఎంపీడీవో రమేశ్ అన్నారు. శుక్రవారం నిమ్మనపల్లి పంచాయతీ అడుసుపల్లిలో ఉపాధి సిబ్బంది చేస్తున్న ఈకేవైసీ సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాబ్‌కార్డులో ఉన్నవారంతా ఈకేవైసీ చేసుకోవాలన్నారు. మండలంలో మొత్తం 6377 జాబ్‌కార్డులు ఉన్నాయని, వాటిలో ఇప్పటికే దాదాపు ఐదు వేల మందికి ఈకేవైసీ పూర్తిచేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ నజీర్, శంకర పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

కలకడ, అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): స్వీయ రక్షణ కోసం బాధితులు చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు శాంత, యశోదరాణి అన్నారు. జాతీయ బాలికా దినోత్సవంలో భాగంగా కోన హైస్కూల్, కలకడ కేజీబీవీ విద్యార్థినులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. అనంతరం బాల్యవివాహాలు, లింగ వివక్షత, పౌష్టికాహారం తదితర అంశాలను వివరించి ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అనిత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విస్తృతంగా సహకార రుణాలు

కలికిరి, అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): ప్రాథమిక సహకార సంఘాల ద్వారా వివిధ రకాల రుణాలను సరళీకృత విధానంలో విస్తృతంగా మంజూరు చేయనున్నట్లు వాయల్పాడు కేంద్ర సహకార బ్యాంకు మేనేజరు లావణ్య తెలిపారు. శుక్రవారం కలికిరి సింగిల్ విండో త్రీమెన్ కమిటీ చైర్మన్ నల్లారి చంద్రకుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్హులైన వారందరికీ ఇళ్ల తనఖా పద్ధతి కింద రూ.3లక్షల నుంచి 5లక్షల వరకూ మంజూరు చేస్తామన్నారు. రూ.5లక్షల వరకూ పంట రుణాలు స్థానిక సహకార సంఘాల ద్వారా మంజూరు చేస్తామన్నారు. పీఎం సూర్యఘర్ పథకం కోసం రెండు నుంచి రూ.ఐదు లక్షల వరకూ 12 శాతం వడ్డీతో అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కలికిరి మాజీ సర్పంచు నల్లారి లక్ష్మీకర్‌రెడ్డి, బ్యాంకు సూపర్‌వైజర్ జి.శ్రీనివాసులు, సీఈవో కొండప్ప, అకౌంటెంట్ గౌస్, త్రీమెన్ కమిటీ సభ్యులు సిబ్బంది పాల్గొన్నారు.

నిబంధనలు పాటించాలి : డీఏవో

మదనపల్లె టౌన్, అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): బాణసంచా దుకాణాలు ఏర్పాటు చేస్తున్నవారు ప్రభుత్వ నిబంధనలు పాటించాలని సబ్‌కలెక్టరేట్ డీఏవో నిర్మలాదేవి అన్నారు. శుక్రవారం స్థానిక సబ్ కలెక్టరేట్‌లో అధికారులు, బాణసంచా దుకాణాల నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దుకాణాల మధ్య ఐదు మీటర్ల దూరం పాటించాలన్నారు. ప్రతి దుకాణం వద్ద అగ్నిమాపక పరికరాలు, ఇసుక, నీరు అందుబాటులో వుంచాలన్నారు. తహసీల్దార్ కిశోర్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ పట్టణంలో రెండు చోట్ల బాణసంచా దుకాణాలు ఏర్పాటు చేస్తున్నారని, రెండు ప్రాంతాల వద్ద రద్దీని క్రమబద్ధీకరించి, ట్రాఫిక్ సమస్య లేకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో ఫైర్‌ఆఫీసర్ శివన్న, టూటౌన్ సీఐ రాజారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

టపాసుల దుకాణాల ఏర్పాటుకు స్థల పరిశీలన

నిమ్మనపల్లి, అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): దీపావళి సందర్భంగా టపాసుల దుకాణాల ఏర్పాటు కోసం తహసీల్దార్ తపస్విని, ఎంపీడీవో రమేశ్, ఎస్ఐ తిప్పేస్వామి శుక్రవారం స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుకాణాల వద్ద ఎలాంటి ప్రమాదం జరగకుండా ఇసుక, డ్రమ్ములలో నీరు, కార్బడయాక్సైడ్ సిలిండర్లను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. అలాగే జీఎస్టీ తగ్గడంతో టపాసులను అధిక ధరలకు విక్రయించరాదని సూచించారు. కార్యక్రమంలో ఆర్ఐ రమేష్, కార్యదర్శి నాగరాజు, దుకాణదారులు అమ్రేశ్, రమేశ్, శంకర తదితరులు పాల్గొన్నారు.

బెంగళూరుకు అదనపు సర్వీసులు

మదనపల్లెఅర్బన్, అక్టోబరు 17: మదనపల్లె నుంచి బెంగళూరుకు వారాంతంలో అదనపు సర్వీసులు నడుపుతున్నట్లు మదనపల్లె-1 డిపో మేనేజరు మూరే వెంకటరమణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం బెంగళూరుకు రెగ్యులర్‌గా ఐదు సర్వీసులు నడుస్తున్నాయని, శని, ఆదివారాల్లో మదనపల్లె-బెంగళూరు నాలుగు అదనపు సర్వీసులు, మదనపల్లె టూ వయా బి.కొత్తకోట-బెంగళూరుకు ఒక సర్వీసు నడుపుతామన్నారు. ఇక రద్దీని బట్టి అదనపు సర్వీసులు పెంచుతామని, ఈ సదావకాశాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

సోంపల్లె సింగిల్ విండోకు త్రీమెన్ కమిటీ

కలికిరి, అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): తంబళ్లపల్లె నియోజకవర్గంలోని సోంపల్లె ప్రాథమిక సహకార సంఘానికి ముగ్గురు సభ్యులతో కూడిన పాలకవర్గాన్ని నియమిస్తూ ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. త్రీమెన్ కమిటీ అధ్యక్షుడిగా గుత్తికొండ త్యాగరాజు, సభ్యులుగా ఎస్.కె.మౌలా సాహెబ్, సి.రవిచంద్రను నియమించారు. ఈ మేరకు సహకార శాఖ ఎక్స్ అఫిషియో ప్రత్యేక ముఖ్య కార్యదర్శి బి.రాజశేఖర్ శుక్రవారం ఆదేశాలు జారీ చేశారు.

ప్రకృతి స్నేహపూర్వక వ్యవసాయం చేయాలి

పీలేరు, అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): సహజ వనరులతో ప్రకృతి స్నేహపూర్వక వ్యవసాయం చేయాలని రైతులకు ఏపీసీఎన్ఎఫ్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ వెంకటమోహన్ పిలుపునిచ్చారు. ఏపీసీఎన్ఎఫ్ ఆధ్వర్యంలో కేవీపల్లె మండలం లక్ష్మిరెడ్డిగారిపల్లెలో నాయక వ్యవసాయ వనరుల కేంద్రం పేరుతో బయో రీసెర్చ్ కేంద్రాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బయో రీసెర్చ్ కేంద్రంలో రైతులకు పంటల రక్షణ, తెగుళ్ల నివారణకు అవసరమైన కషాయాలు, ద్రావణాలు, లింగ ఆకర్షక బుట్టలు, పసుపు-తెలుపు అట్టలు, ద్రవ జీవామృతం, బీజామృతం వంటి అన్ని రకాల ప్రకృతి వ్యవసాయ వనరులు అందుబాటులో ఉంటాయన్నారు. వ్యవసాయ శాఖ ఏడీ రమణరావు మాట్లాడుతూ రైతులు ప్రకృతి వ్యవసాయ పద్ధతులు పాటిస్తే నేలసారం పెరుగుతుందన్నారు. ఫైవ్ లేయర్స్ మోడల్, కిచెన్ గార్డెన్స్, సూర్య మండలం, ఏటీఎం మోడల్స్ వంటి వినూత్న నమూనాల గురించి వివరించారు. కార్యక్రమంలో బయో రీసెర్చ్ కేంద్రం కో-ఆర్డినేటర్ వెంకటరమణారెడ్డి, ప్రకృతి వ్యవసాయ సిబ్బందిపాల్గొన్నారు.

'టీడీపీ నేతలపై ఆరోపణలు చేయడ తగదు'

మదనపల్లె టౌన్, అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): మదనపల్లె టీడీపీ నాయకులపై సోషల్ మీడియాలో వైసీపీ నాయకులు ఆరోపణలు చేయడం తగదని టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి ఆర్‌జే వెంకటేశ్ అన్నారు. శుక్రవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ మున్సిపల్ మాజీ చైర్మన్, టీడీపీ నేత కొడవలి శివప్రసాద్‌పై వైసీపీ నాయకులు అవాస్తవాలను సోషల్ మీడియాలో పోస్టు చేస్తున్నారన్నారు. వైసీపీ ప్రోద్బలంతో కొందరు ప్రజలు, మీడియాను తప్పుదోవపట్టిస్తున్నారన్నారు. కార్యక్రమంలో నరసింహారెడ్డి, జనార్ధన్‌రెడ్డి, రాజశేఖర్, శ్రీనివాసులు, రవి, శివకృష్ణ పాల్గొన్నారు.

కష్టపడ్డ కార్యకర్తలకు నామినేటెడ్ పదవులు ఇవ్వండి

● చిత్తూరు ఎమ్మెల్యేను కలిసిన మయిన్‌బాషా



ములకలచెరువు, అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): తంబళ్లపల్లె నియోజకవర్గంలో పార్టీ కోసం కష్టపడి పని చేసిన కార్యకర్తలకు నామినేటెడ్ పదవుల్లో అవకాశం కల్పించేలా అధిష్టానం దృష్టికి తీసుకెళ్లాలని ములకలచెరువు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మయిన్‌బాషా కోరారు. ఈ మేరకు ఆయన శుక్రవారం చిత్తూరులోని ఎమ్మెల్యే కార్యాలయంలో గురుజాల జగన్‌మోహన్‌ను కలిశారు. ఈ సందర్భంగా ప్రస్తుతం తంబళ్లపల్లె నియోజకవర్గంలో జరుగుతున్న రాజకీయ పరిస్థితుల గురించి ఎమ్మెల్యేకు వివరించారు.

పశువులకు వైద్యసేవలు

పీలేరు, అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): మండలంలోని మద్దెలచెరువు పాళెం గ్రామంలో శుక్రవారం పీలేరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్యశిబిరం నిర్వహించారు. పశువైద్యాధికారి మునిచంద్రారెడ్డి ఆధ్వర్యంలో 70 పశువులకు చికిత్స అందించారు. లయన్స్ క్లబ్ పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ టీవీఎస్ఆర్‌కేవీ ప్రసాద్ మందులు, మినరల్ మిక్సర్, ఇంజెక్షన్లను అందించారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు బీఆర్ నాగబాలాజీ, పూర్వపు అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, సురేంద్రనాథరెడ్డి, శశిధర్‌రెడ్డి, సత్యంరెడ్డి, సుబ్రహ్మణ్యం, పామిడి మహేశ్, మెతుకు మనోజ్ పాల్గొన్నారు.

నకిలీ మద్యాన్ని అరికట్టేందుకే 'సురక్ష యాప్'

వాల్మీకిపురం, అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): నకిలీ మద్యాన్ని అరికట్టేందుకు ప్రభుత్వం సురక్ష యాప్‌ను తీసుకువచ్చిందని జిల్లా ఎక్సైజ్‌శాఖ సూపరింటెండెంట్ మధుసూదన్ అన్నారు. శుక్రవారం మండలంలోని మద్యం దుకాణాలలో ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా మద్యం దుకాణాలలో సురక్ష యాప్ విధానం పాటిస్తున్నారా లేదా అని ఆరా తీశారు. అలాగే మద్యం దుకాణాలకు వచ్చే ప్రజలకు సురక్ష యాప్ పట్ల అవగాహన కల్పించారు. అనంతరం మాట్లాడుతూ అలాగే మద్యం దుకాణాలలో విక్రయాలు పూర్తిగా సురక్ష యాప్ ద్వారా స్కానింగ్ విధానంలో చేపట్టాలని, నిబంధనలు ఉల్లంఘించి ఎక్కడైనా పట్టుబడితే చర్యలు తప్పవన్నారు. జిల్లా వ్యాప్తంగా బెల్టు షాపులను ఇప్పటికే అరికట్టే దిశగా ముమ్మర దాడులు జరుగుతున్నాయన్నారు. కార్యక్రమంలో స్థానిక సీఐ లత, ఎక్సైజ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రిపై ఆరోపణలు చేయడం హేయం

● బీసీ కార్పొరేషన్ చైర్మన్ గురుమూర్తి

మదనపల్లె టౌన్, అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): వైసీపీ పాలనలో మద్యం కుంభకోణం నడిపి కోట్ల రూపాయలు దోచుకున్న వైసీపీ నాయకులకు అంటకాగే జోగి రమేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుపై ఆరోపణలు చేయడం హేయమని రాష్ట్ర బీసీ కార్పొరేషన్ చైర్మన్ వి.గురుమూర్తి అన్నారు. శుక్రవారం మదనపల్లెలో ఆయన మీడియాతో మాటాడుతూ బడుగు, బలహీన వర్గాల గురించి మాట్లాడుతున్న జోగి రమేశ్ వైసీపీ పాలనలో ఏమి ఉద్ధరించారని ప్రశ్నించారు. కల్తీ మద్యం కేసులో ఎంతటివారైనా కటకటాలు లెక్కించాల్సిందేనన్నారు. ఇప్పటికైనా వైసీపీ నాయకులు నోరు అదుపులో పెట్టుకోవాలని, అవాకులు చవాకులు పేలితే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో మదనపల్లె నియోజక వర్గ పరిశీలకులు జి.మల్లికార్జునరెడ్డి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలను ముట్టుకోవద్దు : సీఐ

బి.కొత్తకోట, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులెవరూ సరదాకు కూడా మాదకద్రవ్యాల జోలికి పోకూడదని సీఐ గోపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని సుంకు జూనియర్ కళాశాలలో మాదకద్రవ్యాలు, రోడ్‌సేఫ్టీపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ విద్యార్థి దశలో బలహీన క్షణాలను అధిగమిస్తే భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందన్నారు. ఎవరైనా డ్రగ్స్ వాడుతున్నా, సరఫరా చేస్తున్నా పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. మైనర్లు వాహనాలు నడపరాదన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మంజునాథ్, పోలీసు, సిబ్బంది పాల్గొన్నారు.





చామంతి పూలతోట



ఎడతెరిపి లేని వర్షం.. పూల రైతుకు కష్టం

- కిలో రూ.40కి పడిపోయిన ధర
- లబోదిబోమంటున్న రైతన్నలు

రాజుపాలెం, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): ఎడతెరిపి లేని వర్షాలతో పూల రైతులకు కష్టాలు నష్టాలు తప్పడం లేదు. గత 15 రోజులుగా రోజూ వర్షం పడుతుండడంతో దిగుబడి తగ్గడంతో పాటు రేటు కూడా పతన మైందని పూలరైతులు ఆవేదన చెందుతున్నారు. రాజుపాలెం మండలంలోని టంగుటూరు, దువ్వూరు మండలంలోని క్రిష్ణంపల్లె, బయనపల్లె, జిల్లెల్ల, కానగూడూరు గ్రామాల్లో కుందూనది పరివాహక ప్రాంతంలో బోర్ల కింద దాదాపు 200 ఎకరాల్లో చామంతి, రోజాపూలు, కాకడాలు, మల్లెలు, కనకాంబరాల పూలతోటలు సాగులో ఉన్నాయి. అయితే గత నెల దసరా ఉత్సవాల్లో అధిక రేట్లు పలికిన పూల ధరలు క్రమేణా వర్షాలు అధికం కావడంతో పూల దిగుబడులు తగ్గాయి. ఇక రోజూ వర్షం పడుతుండడంతో గిట్టుబాటు ధర కూడా లేదు. కానగూడూరు మార్కెట్లో కిలో రూ.30 నుంచి 40 పలుకుతుండడంతో కూలీల ఖర్చు కూడా రాదని రైతులు ఆవేదన చెందుతున్నారు. ఒక కూలీకి రూ.250 కూలి డబ్బులు చెల్లిస్తుంటే... రోజుకు 5 నుంచి 10 కేజీలు మాత్రమే పూలు కోస్తారని.. కనీసం కూలీ డబ్బులు కూడా రావడం లేదన్నారు. గతంలో బంతి పూలు రూ.50 నుంచి రూ. 200 అమ్మిన రోజులు కూడా ఉన్నాయని, ఇప్పుడు ఆ రేటు రావడం లేదని రైతులు వాపోయారు.

ఒక వారం ఇలాగే వర్షాలు కొనసాగితే పంట తీసేయడం తప్ప వేరే మార్గం లేదని రైతులు చెబుతున్నారు. ప్రభుత్వం నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు. అలాగే పూల సాగు చేపట్టే రైతులకు రాయితీ రూపంలో మొక్కలు, పురుగుమందులు అందించాలని కోరుతున్నారు.

ఉచిత డ్రైవింగ్ శిక్షణకు ఇంటర్వ్యూలు



ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రాజ్యలక్ష్మి

కడప ఎన్టీఆర్ సర్కిల్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): భారీ మోటరు వాహనాల డ్రైవింగ్‌లో ఎస్సీలకు ఉచిత శిక్షణ కోసం శుక్రవారం ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టరు డాక్టర్ జి.రాజ్యలక్ష్మి ఇంటర్వ్యూలు నిర్వహించారు. లైట్ మోటరు వెహికల్ లైసెన్సు కలిగిన 20 నుంచి 40 సంవత్సరాల్లోపు వయసున్న అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరారు. ఈ మేరకు జిల్లాలో 16 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఇంట ర్వ్యూలకు 15 మంది హాజరయ్యారు. వీరిలో నుంచి పది మందిని ఎంపిక చేయనున్నట్లు ఈడీ తెలిపారు. శిక్షణకు ఎంపికైన అభ్యర్థులకు ఏపీఎస్ఆర్టీసీ మేనేజరు ఆధ్వర్యంలో భారీ మోటరు వెహికల్ డ్రైవింగ్‌లో శిక్షణ ఇచ్చి, శిక్షణ పూర్తయ్యాక అభ్యర్థులకు సర్టిఫికెట్లు అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీఓ ప్రసాద్, ఆర్టీసీ డీఎం కన్యాకుమారి పాల్గొన్నారు.

విద్యుత్తు షాక్‌కు గురై వ్యక్తి మృతి



రాంబాబు మృతదేహం

జమ్మలమడుగు, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): మండలంలోని భీమరాయునికొట్టాల (బీఆర్) గ్రామంలో శుక్రవారం విద్యుత్తు షాక్‌కు గురై వల్లెపు రాంబాబు (40) అనే వ్యక్తి మృతి చెందాడు. పోలీసుల వివరాల మేరకు... రాంబాబు తన ఇంటిలో సెల్ చార్జింగ్ పెట్టి.. పూర్తయిన తర్వాత తీసే సమయంలో ప్లగ్‌బాక్స్ పాతది కావడంతో చేతిలోకి రావడంతో విద్యుత్తు షాక్‌కు గురై పడిపోయాడు. కుటుంబసభ్యులు 108కు సమాచారం ఇవ్వడంతో సిబ్బంది ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించి అప్పటికే మృతిచెందినట్లు నిర్ధారించారు. సమాచారం తెలిసిన ఎస్ఐ రామకృష్ణ, సిబ్బంది ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. మృతుడు రాంబాబు కూలి పనులు చేసుకుని జీవనం సాగించేవాడు. ఈయనకు భార్య రూపావతి, ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జమ్మలమడుగు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ నరేష్‌బాబు, ఎస్ఐ రామకృష్ణ తెలిపారు.

విద్యుత్‌తీగలు తగిలి రెండు గేదెలు...

వల్లూరు, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని భాకరాపురం గ్రామంలో విద్యుత్ తీగలు తగులుకుని శుక్రవారం రెండు గేదెలు మృతి చెందినట్లు బాధిత రైతు తెలిపారు. వివరాల్లోకి వెళితే.. గురువారం రాత్రి కురిసిన గాలి వానకు భాకరాపురం గ్రామ సమీపంలోని పొలాల్లో విద్యుత్ లైన్లు తెగి నేల మీద పడ్డాయి. శుక్రవారం ఉదయం 10గంలకు సమయంలో గ్రామానికి చెందిన టి.నాగేశ్వర్‌రెడ్డి అనే రైతు తన గేదెలను మేపడానికి పొలాలకు తోలుకుని వెళ్లాడు. పొలంలో తెగి పడి ఉన్న విద్యుత్ తీగలు మొదట వెళుతున్న రెండు గేదెలకు తగలడంతో షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందాయి. గేదెలు మృతి చెందడాన్ని గమనించిన రైతు అప్రమత్తమై మిగిలిన గేదెలను పక్కకు తోలడంతో అవి సురక్షితంగా బయటపడ్డాయి. సుమారు ఒకటిన్నర లక్ష నష్టపోయినట్లు బాధిత రైతు తెలిపారు.

బోటు షికారుపై జిల్లా అధికారుల ఫిర్యాదు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

జమ్మలమడుగు, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): గండికోటలో అనుమతిలేని బోటు షికారుపై శుక్రవారం రాత్రి 7.30 గంటలకు కడప టూరిజం డివిజన్ ఇన్‌చార్జి మల్లికార్జునగౌడ్, మరో అధికారి సీఐ నరేష్‌బాబును కలిసి ఫిర్యాదు చేశారు. ఇటీవల గండికోటలో అనుమతిలేని బోటు షికారుపై ఫిర్యాదు వెల్లువెత్తాయి. ఆంధ్ర జ్యోతి దిన పత్రికలో కథనం ప్రచురితమైంది. స్పందించిన జిల్లా అధికారులు జమ్మలమడుగు అర్బన్ పోలీసు స్టేషన్‌లో సీఐ నరేష్‌బాబును కలిసి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఆ దిశగా సీఐ నరేష్‌బాబు గండికోటకు వెళ్లి పరిశీలిస్తామని తెలిపారు.

భర్త గొడవ పడ్డాడని భార్యపై దాడి

మైదుకూరు అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): భర్త గొడవ పడ్డాడన్న కక్షతో భార్యపై దాడి చేసిన ఘటన మైదుకూరులో జరిగింది. స్థానిక అరుంధతీనగర్‌కు చెందిన గద్దె రవి ఈనెల 11 తేదీ బచ్చనపల్లి పాలకొండయ్యతో గొడవ పడ్డాడు. ఈ కక్షతో 14వ తేదీ రవి భార్య సుజాతపై పాలకొండయ్యతో పాటు రాజేష్, పెద్ద ఓబులేసులతో కలిసి దాడి చేసి గాయపరిచారు. ఆమెను ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. ఈ మేరకు మైదుకూరు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు తెలిపారు.

వేపచెట్టుకు నిప్పు..



వేప చెట్టు నుంచి ఎగిసి పడుతున్న పొగలు

కాశినాయన అక్టోబరు 17 (ఆంధ్ర జ్యోతి): మండలంలోని ఉప్పలూరు గ్రామంలో పెద్దపీరయ్య స్వామి దర్గా లోపల ఉన్న వేపచెట్టు నుంచి శుక్రవారం దట్టమైన పొగలు బయటకు వ్యాపించాయి. దీంతో ఏం జరిగిందో తెలియక గ్రామస్తులు ఆందోళన కు గురయ్యారు. అక్కడకు వెళ్లి పరిశీలించగా.. చెట్టు తొర్రలో నిప్పంటుకోవడంతో పొగలు వస్తున్నాయని గ్రహించారు. ఫైర్ సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో వాళ్లు వచ్చి మంటలను ఆర్పడంతో గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు.

నిబంధనలు పాటించకపోతే టపాసుల దుకాణాలు సీజ్

పులివెందుల రూరల్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): పులివెందులలో ఏర్పాటు చేసే టపాసుల దుకాణాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించి, నిబంధనలు పాటించని దుకాణాలను సీజ్ చేస్తామని పులివెందుల ఆర్డీఓ చిన్నయ్య హెచ్చరించారు. శుక్రవారం స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో లాటరీ ద్వారా దుకాణాలను కేటాయింపు కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆర్డీఓ మాట్లాడుతూ పులివెందుల పట్టణంలో 37 మంది టపాసుల విక్రయాలకు దరఖాస్తు చేసుకున్నారన్నారు. లైసెన్స, విద్యుత్, ఫైర్, రెవెన్యూ, పోలీస్ తదితర శాఖల పరిశీలన అనంతరం 28 మంది అర్హులుగా తేలిందన్నారు. వీరికి టెంపరరీ లైసెన్స్ ఇచ్చి లాటరీ పద్ధతి ద్వారా దుకాణాల ఏర్పాటుకు నెంబర్లు కేటాయించామన్నారు.

చర్చలు విఫలమైతే సమ్మెకు సిద్ధం

- స్ట్రగుల్ కమిటీ నాయకులు
- ఆర్టీపీపీలో నల్లబ్యాడ్జీలతో నిరసన



ఆర్టీపీపీలో నల్లబ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులు, కార్మికులు

ఎర్రగుంట్ల, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ యాజమాన్యాలతో జరుగుతున్న చర్చలు విఫలమైతే జేఏసీతో కలిసి సమ్మెకు సిద్ధమని విద్యుత్ స్ట్రగుల్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్నపూస సుబ్బిరెడ్డి, ఇతర నాయకులు పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇచ్చిన పిలుపుమేరకు శుక్రవారం ఆర్టీపీపీలో కాంట్రాక్టు కార్మికులు, ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని నల్లబ్యాడ్జీలతో మెయిన్ గేటు వద్ద ధర్నా చేశారు. కాంట్రాక్టు కార్మికుల ప్రధాన డిమాండ్ సంస్థలో విలీనం, సమాన పనికి సమాన వేతనం, ఉద్యోగుల పెండింగ్ డీఏలు, అన్ లిమిటెడ్ మెడికల్ పాలసీ విషయంలో మొండివైఖరి విడనాడాలని స్ట్రగుల్ కమిటీతో చర్చలు జరపాలన్నారు. విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్టు కార్మికులను రెగ్యులర్ చేయాలన్నది న్యాయమైన చిరకాల కోరిక అన్నారు. థర్డ్ పార్టీ కాంట్రాక్టు వ్యవస్థను తొలగించి యాజమాన్యమే డైరెక్ట్‌గా కార్మికులకు వేతనాలు చెల్లించాలన్నారు. దీంతో ప్రైవేటు కాంట్రాక్టర్లకు చెల్లించే సూపర్‌వైజర్ చార్జీలు, పన్నుల రూపంలో విద్యుత్ సంస్థలకు రూ.192కోట్లు ఆదా అవుతుందన్నారు. విద్యుత్ యాజమాన్యాలు ఆదిశగా ఆలోచించడం లేదన్నారు. తెలంగాణాలో విద్యుత్ కాంట్రాక్టు కార్మి కులను సంస్థలో విలీనం చేసుకుని పేస్కేల్స్ ఇస్తున్నారని, అక్కడలేని అభ్యంతరాలు న్యాయపరమైన చిక్కులు ఏపీలో మాత్రం ఎందుకొస్తాయని ప్రశ్నించారు. పీఆర్సీ అమలు చేయడంలో కూడా కాంట్రాక్టు కార్మికులకు భారీగా నష్టం జరుగుతోందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, విద్యుత్ యాజమాన్యాలు కార్మికుల విషయంలో ఆలోచించి న్యాయం చేయాలన్నారు. కార్యక్రమంలో వెంకటస్వామి, హరిఓబుళరెడ్డి, వి.గంగయ్య, చంద్రశేఖర్, డి.పుల్లారెడ్డి, జేఆర్‌మోహన్,అబ్దుల్‌హమీద్, వెంకటరమణ, రాజు, ప్రసాద్‌లు పాల్గొన్నారు.

కోతమిల్లుల నిర్వహణపై విజిలెన్స్



కోతమిల్లుల్లో పరిశీలన చేస్తున్న అటవీశాఖ విజిలెన్స్ అధికారులు

ప్రొద్దుటూరు రూరల్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): ప్రొద్దుటూరులోని కోత మిల్లుల నిర్వహణ తీరుపై అటవీశాఖ విజిలెన్స్ అధికారులు విచారణ చేపట్టారు. ఫారెస్టు విజిలెన్స్ డీఎఫ్ఐ ధర్మరక్షిత్ ఆధ్వర్యంలో రెండు రోజులుగా కోత మిల్లులలో ముమ్మర తనిఖీలు నిర్వహించారు. శుక్రవారం స్థానిక ఏకోపార్కులో జరుగుతున్న నగరవనం పనులను పరిశీలించారు. నిబంధనలకు విరుద్ధంగా పట్టణంలో స్వామిల్లులు నిర్వహిస్తున్నారని ఫిర్యాదులు అందడంతో వాటిని పరిశీలించారు. రిజర్వు ఫారెస్టుకు సమీపంలోస్వామిల్లులు ఉండకూడదన్నారు. మిల్లుల యజమానులతో మాట్లాడి లైసెన్సులు, ఇతర రికార్డులను పరిశీలించారు. అనుమతులు లేనివాటికి తగిన ఆదేశాలు జారీ చేసి లైసెన్సులు రెన్యువల్ చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎఫ్ఆర్‌వో హేమాంజలి, తదితరులు పాల్గొన్నారు.

నూతన విజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలి



సర్వజ్ఞ 2కె25 వర్క్‌షాప్‌లో విద్యార్థులు

పులివెందుల రూరల్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): నూతన ఒరవడితో కూడిన విజ్ఞానాన్ని విద్యార్థులు అందిపుచ్చుకొని భవిష్యత్తులో ఉన్నత ఉద్యోగాలు పొందాలని జేఎన్టీయూ కళాశాల ప్రిన్సిపాల్ విష్ణువర్దన్ అన్నారు. శుక్రవారం స్థానిక జేఎన్టీయూ కళాశాలలో సర్వజ్ఞ 2కె25 కార్యక్రమంలో భాగంగా ప్రాజెక్ట్ ఎక్స్‌పో, కోడింగ్ చాలెంజెస్ టెక్ మేమ్‌తో పాటు జనరేటివ్ ఏఐ మరియు ఫుల్‌స్టాక్ వర్క్‌షాప్ నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్రంలోని వివిధ ఇంజనీరింగ్ కళాశాలల విద్యార్థినీ విద్యార్థులు, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శేషమహేశ్వరమ్మ, కార్యక్రమ కన్వీనర్ మురళి, కోఆర్డినేటర్లు మహీంద్రరెడ్డి, ముని లావణ్య పాల్గొన్నారు.

డాక్టర్ శ్రీనితకు ఉత్తమ అవార్డు



వైవీయూ వీసీ బి.రాజశేఖర్ చేతులమీదుగా అవార్డు అందుకుంటున్న శ్రీనిత

పులివెందుల రూరల్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): పులివెందులలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో విధులు నిర్వహిస్తున్న డాక్టర్ శ్రీనిత ఉత్తమ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ అవార్డు అందుకున్నారు. యోగివేమన విశ్వవిద్యాలయంలో వైస్‌చాన్సలర్ బి.రాజశేఖర్ చేతులమీదుగా ప్రశంసాపత్రం, మెమెంటో అందించి ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా డాక్టర్ శ్రీనిత మాట్లా డుతూ ఈ అవార్డుతో తన బాధ్యత మరింత పెరిగిందన్నారు. వైవీయూ రిజిస్ట్రార్ పి.పద్మ, వైవీయూ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ శ్రీనివాస్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ వెంకటరామిరెడ్డి, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సి పాల్ డాక్టర్ బి.శ్రీనివాసులు, కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర బృందం అభినందించారు.

ఎయిడ్స్ మహమ్మారిని తరిమికొడదాం

రామాపురం, అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఎయిడ్స్ మహమ్మారిని తరిమికొడదామని ప్రజా చైతన్య సేవా సంఘం ప్రాజెక్టు మేనేజర్ విజయలక్ష్మి, సుహాసినీలు పిలుపునిచ్చారు. మండలంలోని ఆదర్శ పాఠశాలలో కస్తూర్బా పాఠశాలలో శుక్రవారం ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో ప్రజాచైతన్య సేవా సంఘం ఎయిడ్స్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసదస్సునుద్దేశించి వారు మాట్లాడుతూ అన్నిశాఖల అధికారులు విద్యార్థినీ, విద్యార్థులు ఎయిడ్స్ మహమ్మారి నివారణకు ప్రజలను చైతన్యవంతులను చేయాలని కోరారు. ప్రిన్సిపాల్ శ్యామలాదేవి, పుష్పలత, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

బోద కొట్టం దగ్ధం

మైదుకూరు అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గంజికుంట ఎస్సీ కాలనీలో శుక్రవారం రాత్రి ప్రమాదవశాత్తు జరిగిన అగ్ని ప్రమాదంలో బీంగాళ్ల చెంద్రాయుడుకు చెందిన బోదకొట్టం దగ్ధం అయ్యింది. భయంతో కుటుంబ సభ్యులు బయటకు పరుగులు తీసి మైదుకూరు ఫైర్‌స్టేషన్‌కు సమాచారం ఇచ్చారు. హుటాహుటిన ఫైర్ అధికారులు వచ్చి మంటలను ఆర్పారు. ప్రమాదంలో ఇంటిలోని సామగ్రి కాలిపోయిందని, ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు కోరారు.

ఉల్లి పంట దున్నేశారు..



ఉల్లి పంటను రోటోవేటర్‌తో దున్నేస్తున్న రైతు

ముద్దనూరు అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): కోతకు వచ్చిన ఉల్లి పంటకు గిట్టుబాటు ధర లేక పోవడంతో రైతులు పంటను పొలంలోనే పశువులకు, గొర్రెలకు వదిలేస్తున్నారు. చింతకుంట గ్రామంలో ఓ రైతు శుక్రవారం పంటను రోటోవేటర్‌తో దున్నేశాడు. వివరాల్లోకి వెళితే... మండలంలో దాదాపు 950 ఎకరాల్లో ఉల్లి పంటసాగు చేశారు. పంట చేతి కొచ్చిన సమయంలో గిట్టుబాటు ధర లేదు. క్వింటా రూ.400 మాత్రమే ధర పలుకుతోంది. ఇక కోత సమయంలో వర్షాలు పడుతుండటంతో రైతుల్లో ఆశలు సన్నగిల్లాయి. కూలీల ఖర్చులు కూడా రావని చాలా మంది రైతులు పంటను పొలంలోనే పశువులకు వదిలేశారు. ఈ నేపథ్యంలో చింతకుంట గ్రామానికి చెందిన నాగిరెడ్డి అనే రైతు 5 ఎకరాల్లో సాగు చేసిన ఉల్లి పంటను రోటోవేటర్‌తో దున్నివేశాడు. పంటసాగుకు ఎకరాకు దాదాపు రూ.40వేలు ఖర్చు అయ్యిందన్నారు. ప్రభుత్వం నష్టపోయిన ఉల్లి రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు. కాగా, ఉల్లికి గిట్టుబాటు ధర లేదని ఉన్నతాధికారుల దృష్టి తీసుకెళ్లామని, ఈ క్రాప్ చేసుకున్న రైతులకు హెక్టారుకు రూ.50వేలు ఇన్‌పుట్ సబ్సిడీ వచ్చే అవకాశం ఉందని ముద్దనూరు ఉద్యానశాఖాధికారి మల్లేశ్వరరెడ్డి తెలిపారు.

మహిళ మృతికి కారణమైన క్లినిక్ సీజ్



సీజ్ చేసిన ఎంవీఆర్ మెడికల్ స్టోర్ క్లీనికల్ ల్యాబ్

మైదుకూరు అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): మైదుకూరు పట్టణంలో అనుమతులు లేకుండా మెడికల్ స్టోర్‌లో క్లినిక్‌ను నిర్వహిస్తూ మహిళ మృతికి కారణమైన ఎంవీఆర్ ఆర్ఎంపీ కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు సీజ్ చేశారు. శుక్రవారం జిల్లా వైద్యాధికారి భారతి ఆర్ఎంపీ కేంద్రంలో తనిఖీలు చేపట్టి చర్యలు చేపట్టారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా చాలా మంది మందుల దుకాణాలలో ఆర్ఎంపీ కేంద్రాలను ఏర్పాటు చేసుకొని వైద్యం చేస్తున్నారన్నారు. అటువంటి మెడికల్ స్టోర్లు, క్లీనిక్‌లు, క్లీనికల్‌ల్యాబ్‌లు, ఆర్ఎంపీ కేంద్రాలపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మెడికల్ స్టోర్‌లను యజమానులు కాకుండా ఇతర వ్యక్తులు నిర్వహిస్తే డ్రగ్ నియంత్రణ అధికారులు చర్యలు తీసుకుంటారన్నారు. అనుమతులు ఉన్న ప్రైవేటు ఆసుపత్రులలో ఎంబీబీఎస్ అర్హత ఉన్న డాక్టర్లు అఫిడవిట్ ద్వారా సూచించిన సమయంలో వైద్యం అందించవచ్చని తెలిపారు. ప్రజలు అర్హత ఉన్న వైద్యుల వద్ద, ప్రభుత్వ ఆసుపత్రులలో మాత్రమే చికిత్స చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌ఓ మల్లేష్, మెడికల్ ఆఫీసర్ అయేషా, జిల్లా అధికారులు, సూపర్‌వైజర్లు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

7న జిల్లాలో హాకీ ఉత్సవాలు

కడప స్పోర్ట్స్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): భారతదేశంలో హాకీ ఇండియా అసోసియేషన్ స్థాపించి వందేళ్లు పూర్తి అవుతున్న సందర్భంగా.. హాకీ ఇండియా శత జయంతి ఉత్సవాలను నవంబరు 7న జిల్లాలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు జిల్లా హాకీ సంఘం అధ్యక్షుడు జె.రవి, కార్యదర్శి శేఖర్ తెలిపారు. శుక్రవారం స్థానిక డీఎస్ఏ స్టేడియంలో కడప హాకీ సంఘం సభ్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించి మాట్లాడారు. శత జయంతి ఉత్సవాలు భారతదేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్నారని, అందులో భాగంగా ఏపీ రాష్ట్ర హాకీ అసోసియేషన్ ఆదేశాల మేరకు నవంబరు 7న జిల్లాలో ఉత్సవాలు ఘనంగా జరిపేందుకు తీర్మానించామన్నారు. ఈ మేరకు పురుషులు, మహిళలకు హాకీ పోటీలు నిర్వహిస్తామని, సీనియర్ క్రీడాకారులకు సన్మాన కార్యక్రమం ఉంటుందని తెలిపారు.

చిత్రజ్యోతి
★ SINCE 1965 ★

పంచాయతీ సెక్రటరీ



వింటేజ్ కపుల్ శివాజీ, లయ మరోసారి కలసి నటిస్తున్న చిత్రం నిర్మాణదశలో ఉంది. ఈటీవీ విన్‌తో కలసి శివాజీ నిర్మిస్తున్న ఈ చిత్రంలో ఆయన పంచాయతీ సెక్రటరీ శ్రీరామ్‌గా నటిస్తున్నారు. దీపావళి పండగ సందర్భంగా ఈ చిత్రం నుంచి శివాజీ లుక్ విడుదల చేశారు. తన కుటుంబంతో కలసి దీపావళి పండగ సెలబ్రేట్ చేసుకోవడానికి పటాసులు తీసుకెళుతున్న లుక్ అది. అన్యాయాన్ని సహించని వ్యక్తిగా, నిజాయతీపరుడిగా శివాజీ ఇందులో నటిస్తున్నారు. భార్యాబిడ్డలే అతని ప్రపంచం, వాళ్ల కోసం ప్రాణాలు ఇవ్వడానికైనా వెనుకాడని వ్యక్తి పాత్రలో శివాజీ అభినయం ఆసక్తికరంగా ఉంటుందని దర్శకుడు సుధీర్ శ్రీరామ్ చెప్పారు. చిత్రం టైటిల్, ఇతర విశేషాలు త్వరలో వెల్లడిస్తామన్నారు. అలీ, ధనరాజ్, ప్రిన్స్, జబర్దస్త్ ఇమ్మాన్యుయేల్ తదితరులు ఈ చిత్రంలో నటిస్తున్నారు.

వంద శాతం హిట్ కొడతాం



సుధీర్ బాబు

సుధీర్ బాబు ప్రధాన పాత్రధారునిగా దర్శకద్వయం వెంకటేశ్ కల్యాణ్, అభిషేక్ జైస్వాల్ తెరకెక్కిస్తోన్న చిత్రం 'జటాధర'. ఈ సినిమా ద్వారా బాలీవుడ్ నటి సోనాక్షి సిన్హా తెలుగు తెరకు పరిచయం అవుతున్నారు. జీ స్టూడియోస్, ప్రేరణ అరోరా సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఇప్పటికే మేకర్స్ రిలీజ్ చేసిన టీజర్‌కు మంచి స్పందన లభిస్తోంది. తాజాగా ప్రిన్స్ మహేశ్‌బాబు సోషల్ మీడియా వేదికగా ట్రైలర్ రిలీజ్ చేశారు. ట్రైలర్‌లో భూత పిశాచాలు, శాపగ్రస్త ఆలయాలు, ఆధ్యాత్మిక యుద్ధాలను కళ్లు తిప్పుకోలేని విధంగా చూపించారు. సుధీర్ బాబు నేలపై ఉన్న రక్తం తాగుతూ తపస్సులోకి వెళ్లే సన్నివేశం ఒళ్లు జలదరింపజేస్తుంది. భయానక సన్నివేశాలతో పాటు భారతీయ పురాణ వైభవాన్ని కూడా అద్భుతంగా తెరకెక్కించారు. అనంతరం నిర్వహించిన వేడుకలో హీరో సుధీర్ బాబు మాట్లాడుతూ 'ఈ సినిమాలో అద్భుతమైన కథ ఉంది. అంతకు మించిన భావోద్వేగాలుంటాయి. ధన పిశాచి పాత్రలో సోనాక్షి సిన్హా అదరగొట్టారు. ప్రేక్షకుల డబ్బులకు విలువ ఇచ్చినప్పుడు సినిమా వంద శాతం విజయం సాధిస్తుంది. 'జటాధర' కూడా వంద శాతం హిట్ కొడుతుంది. నవంబరు 7న కుటుంబ సభ్యులందర్నీ సినిమాకు తీసుకెళ్లండి' అని అన్నారు. నటి శిల్పా శిరోద్కర్ మాట్లాడుతూ 'చాలా రోజుల తర్వాత 'జటాధర'తో తెలుగులో నటించడం చాలా ఆనందంగా ఉంది' అని అన్నారు.

విజయం సాధించాం



సిద్ధు జొన్నలగడ్డ

"తెలుసు కదా' సినిమా చేయాలని అనుకున్నప్పుడు నా మనసులో ఒక భయం ఉండేది. ఆ భయం యాక్టర్‌గా కాదు రైటర్‌గా. ప్రతీ సన్నివేశంలో పంచులు లేకుండా ప్రేక్షకుల్ని మెప్పించగలమా అనే సందేహం ఉండేది. ఈ రోజు ఆ భయం పోయింది. థియేటర్ల ఎదుట హౌస్‌ఫుల్ బోర్డులు చూస్తుంటే మేము విజయం సాధించామనే ఆనందం కలిగింది. సినిమాకు అన్ని చోట్ల నుంచి అద్భుతమైన స్పందన వస్తోంది. ఆదరించిన ప్రేక్షకులకు కృతజ్ఞతలు' అని అన్నారు హీరో సిద్ధు జొన్నలగడ్డ. ఆయన కథానాయకుడిగా నీరజ కోన తెరకెక్కించిన చిత్రం 'తెలుసు కదా'. రాశీ ఖన్నా, శ్రీనిధి శెట్టి హీరోయిన్లు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బేనర్‌పై టీజీ విశ్వప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మించారు. ఈ సినిమా శుక్రవారం విడుదలైంది. ఈ సందర్భంగా చిత్రబృందం ప్రెస్ మీట్ నిర్వహించింది. చిత్ర దర్శకురాలు నీరజ కోన మాట్లాడుతూ 'సినిమాకు వస్తున్న స్పందనను చూస్తుంటే చాలా ఎమోషనల్‌గా ఉంది. చిత్ర కథలో మేము కనెక్ట్ అయిన పాయింట్‌తో ప్రేక్షకులు కూడా అంతే అద్భుతంగా కనెక్ట్ అయ్యారు. మా నిర్మాతలు విశ్వ గారు, కృతి గారు, హీరో సిద్ధు, హీరోయిన్లు రాశీ ఖన్నా, శ్రీనిధి శెట్టి, చిత్ర బృందం మొత్తానికి కృతజ్ఞతలు' అని అన్నారు. నటుడు వైవా హర్ష మాట్లాడుతూ 'మా చిత్రాన్ని విజయవంతం చేసిన ప్రేక్షకులకు కృతజ్ఞతలు' అని చెప్పారు.

సందేశాత్మకం



జాతీయ అవార్డు గ్రహీత నరసింహ నంది దర్శకత్వం వహిస్తున్న చిత్రం 'ప్రభుత్వ సారాయి దుకాణం'. దైవ నరేశ్ గౌడ, పరిగి స్రవంతి మల్లిక్ నిర్మిస్తున్నారు. చిత్రబృందం ఇటీవలే టీజర్ విడుదల కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ సందర్భంగా నిర్మాతలు మాట్లాడుతూ 'మా సినిమా ప్రచార చిత్రాలకు చక్కని స్పందన వచ్చింది. కథానుసారం తెలంగాణ యాసలో కొన్ని పాత్రలు పలికిన సంభాషణలను కొందరు విమర్శించారు, కానీ సినిమా ఎవరినీ కించపరిచేలా ఉండదు. సందేశాత్మకంగా ఉంటుంది' అని చెప్పారు. త్వరలో ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నామని దర్శకుడు తెలిపారు.



అనుబంధాలను ఆవిష్కరించే చిత్రం

'నేను నటించే సినిమాలు చాలా బావుంటాయి అనే ఇమేజ్‌ను ప్రేక్షకుల దగ్గర తెచ్చుకోవాలనేదే నా ప్రయత్నం. అది 'కె-ర్యాంప్' చిత్రంతో పూర్తిగా నెరవేరుతుందనే నమ్మకం ఉంది. కుటుంబ అనుబంధాలను తెరపై గొప్పగా ఆవిష్కరించే చిత్రమిది' అని కిరణ్ అబ్బవరం అన్నారు. ఆయన కథానాయకుడిగా జైన్స్ నాని దర్శకత్వం వహించిన చిత్రం 'కె-ర్యాంప్'. రాజేశ్ దండా, శివ బొమ్మక్ నిర్మించారు. నేడు ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకొస్తోంది. ఈ సందర్భంగా శుక్రవారం చిత్రబృందం మీడియాతో ముచ్చటించింది. జైన్స్ నాని మాట్లాడుతూ 'మా సినిమాపై ప్రేక్షకుల్లో ఇప్పటికే ప్రచార చిత్రాలతో మంచి ఆసక్తి ఏర్పడింది. ఈ సినిమాలో డైలాగ్స్ ప్రేక్షకులకు బాగా నచ్చాయి. వాటిని ప్రేక్షకులు చెబుతుంటే చాలా సంతోషంగా అనిపించింది. ప్రథమార్థంలో ప్రేమకథ, ద్వితీయార్థంలో కుటుంబ అనుబంధాలు, భావోద్వేగాలు ప్రేక్షకులను అమితంగా ఆకట్టుకుంటాయి' అని చెప్పారు.





వ్యాసరచనలో విద్యార్థిని ప్రతిభ

- అభినందించిన కలెక్టర్ నిశాంత్‌కుమార్



నవ్యలతకు బహుమతిని అందజేస్తున్న కలెక్టర్

సుండుపల్లె, అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా బాలికల హక్కులను కాపాడటం, గర్భాశయ నిషేధ చట్టంపై జిల్లా కేంద్రంలో నిర్వహించిన జిల్లా స్థాయి వ్యాస రచన పోటీల్లో సుండుపల్లె జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని నవ్యలతకు మొదటి బహుమతి వచ్చినట్లు మండల విద్యాశాఖ అధికారులు వెంకటేశ్‌నాయక్, రవీంద్రనాయక్‌లు తెలిపారు. ఈ సందర్భంగా మొదటి బహుమతి వచ్చిన విద్యార్థినికి కలెక్టర్ నిశాంత్ కుమార్ ప్రోత్సాహక బహుమతిని అందజేసి అభినందించారు. అనంతరం మండలంలోని ప్రభుత్వ బడుల్లో చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థుల ఆవశ్యకతను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.

రైల్వేకోడూరులో కంచి పీఠాధిపతి



భక్తులకు ఆశీర్వాదం ఇస్తున్న పీఠాధిపతి

రైల్వేకోడూరు, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): మండలంలోని సూరపురాజుపల్లెలో కోదండరామాలయ సంప్రోక్షణ, మహా కుంభాభిషేకం కార్యక్రమంలో పాల్గొనేందుకు కంచికామకోటి పీఠాధిపతి విజయేంద్రసరస్వతి గురువారం సాయంత్రం సూరపురాజుపల్లెకు చేరుకున్నారు. రాత్రి సూరపురాజు శివరామరాజు ఇంట్లో బస చేశారు శుక్రవారం ఆయన కోదండరామాలయ మహా కుంభాభిషేకం పూజలు, హోమాలు నిర్వహించారు. ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, రైతుల పాడిపంటలు అభివృద్ధి చెందాలని, భక్తులకు దీవెనలు ఇచ్చారు. ప్రతి ఒక్కరిలోనూ ఆధ్యాత్మిక చింతన ఉంటే భక్తిభావం పెరుగుతుందన్నారు. ఈ పూజల్లో కళ్యాణ్ దాస్ పాల్గొన్నారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

కలకడ, అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): బాలయ్యగారిపల్లె పంచాయతీ పరిధిలోని ఝరికోన నీటిలో వ్యక్తి మృతదేహం లభ్యమైనట్లు హెడ్‌కానిస్టేబుల్ ముజీబ్‌అహ్మద్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు.. మృతి చెందిన వ్యక్తి వయస్సు 45సంవత్సరాలు ఉంటుందని, మృతి చెంది రెండు రోజులకుపైగా కావడంతో ఆనవాళ్లు లభ్యం కాలేదన్నారు. మృతుడు ఫుల్ హ్యాండ్స్ లైట్ గ్రీన్, పసుపు రంగు చొక్కా ధరించినట్లు తెలిపారు. దురదృష్టవశాత్తు కాలు జారి నీటిలో మునిగి ప్రాణాలు కోల్పోయాడా...?లేక మరేదైనా ప్రమాదంలో మృతి చెందాడా అన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు హెచ్‌సీ తెలిపారు.

హౌసింగ్ అధికారులపై చర్యలకు సిద్ధం

- నోటీసులు జారీ చేసిన ప్రభుత్వం

కలికిరి, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): జిల్లా హౌసింగ్ శాఖలో ప్రస్తుతం సస్పెన్షన్‌లో వున్న ఇద్దరు అధికారలపై తుది చర్యలు తీసుకొనేందుకు ప్రభుత్వం సమాయత్తమైంది. ఇందు కనువుగా వారిద్దరిపై నమోదైన అభియోగాలు స్పష్టమైన సాక్ష్యాధారాలతో రుజువైన నేపథ్యంలో తదుపరి చర్యల కోసం ఇరువురికీ శుక్రవారం ప్రభుత్వం నోటీసులు జారీ చేసింది. అన్నమయ్య జిల్లా ఇన్‌చార్జి హౌసింగ్ అధికారిగా వున్న ఎక్జిక్యూటివ్ ఇంజినీరు బి.సాంబశివయ్య, పీలేరు ఇన్‌చార్జి ఈఈగా వున్న రాయచోటి డీఈఈ బుక్యా గోపాల్ నాయక్‌లను పలు ఆరోపణలపై జూలై 14న ప్రభుత్వం సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. ఇప్పటికీ ఈ ఇద్దరూ సస్పెన్షన్‌లో వున్న నేపథ్యంలో తాజాగా ఇరువురిపై నమోదైన అభియోగాల్లో సాక్ష్యాధారాలున్న కారణంగా తదుపరి చర్యలు తీసుకునేందుకు రుజువులను వారి ముందుంచుతూ నోటీసులు జారీ చేసింది. డీఈఈ గోపాల్ నాయక్ తన కింద పనిచేసే ఎ.శ్రీహరి నుంచి రూ.21 వేలు ఫోన్ పే ద్వారా లంచం తీసుకున్నాడని రుజువైంది. అదే విధంగా శ్రీహరి నుంచి మరో రూ.50 లంచంగా తన కంప్యూటర్ ఆపరేటర్ ఫోన్ పే ద్వారా ఈఈ సాంబశివయ్య తీసుకున్నాడనేది రుజువైందని నోటీసులో పేర్కొన్నారు. ఏసీబీ అధికారులు క్షుణ్ణంగా దర్యాప్తు చేసిన అనంతరం పలు సాక్ష్యాధారాలను సేకరించారు. మొత్తం మీద ఈ ఇరువురిపై నమోదైన అవినీతి వ్యవహారాల్లో సాక్షులుగా వర్క్ ఇన్‌స్పెక్టర్ అనగాని శ్రీహరి, ఔట్ సోర్సింగ్ ఏఈ ముద్దన రామమోహన్, రాయచోటి డీఈఈ పూల చంద్రశేఖర్, సుండుపల్లె ఇంజినీరింగ్ అసిస్టెంట్ బి.చంద్రశేఖర్ నాయక్‌లు ప్రధాన సాక్షులుగా నిలిచారని నోటీసులో పేర్కొన్నారు. దీనిపై ఇరువురూ 10 రోజుల్లోగా వివరణలు పంపుకోవాలని ఆదేశించారు. ఆ తరువాత తీసుకోబోయే చర్యలను నిర్ణయించనున్నారు. ఈ మేరకు గృహ నిర్మాణ శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి అజయ్ జైన్ శుక్రవారం ఇరువురికీ వేర్వేరు నోటీసులు జారీ చేశారు.

విద్యార్థులకు సైన్స్ సెమినార్లు ఉపయోగకరం

- జిల్లా ఉప విద్యాశాఖ అధికారి నాగయ్య



విజేతలకు బహుమతులు అందిస్తున్న దృశ్యం

రాయచోటిటౌన్, అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): విద్యార్థుల్లో శాస్త్రీయ పోకడలపై అవగాహన పెంపొందించేందుకు సైన్స్ సెమినార్లు ఎంతగానో ఉపయోగపడతాయని జిల్లా ఉప విద్యాశాఖ అధికారి లంకయ్యగారి నాగయ్య తెలిపారు. శుక్రవారం పట్టణంలోని డైట్ కళాశాలలో జిల్లా సైన్స్ అధికారి మార్ల ఓబుల్‌రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా స్థాయి సైన్స్ సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఉప విద్యాశాఖ అధికారి నాగయ్య మాట్లాడుతూ క్వాంటం యుగం ప్రారంభం, బలాలు, బలహీనతలు అను అంశాన్ని విద్యార్థులు చక్కగా అవగాహన చేసుకుని సెమినార్‌లో వివరించారన్నారు. ఇలాంటి సెమినార్లు విద్యార్థుల్లో విమర్శనాత్మక ఆలోచనలను, కమ్యూనికేషన్ నైపుణ్యాలను పెంపొందిస్తాయన్నారు. నేషనల్ కౌన్సిల్ ఆఫ్ సైన్స్ మ్యూజియం, భారత ప్రభుత్వ సాంస్కృతిక మంత్రిత్వశాఖ సహకారంతో ఆంధ్రప్రదేశ్ పాఠశాల విద్యాశాఖ ఆదేశాలతో జిల్లా స్థాయి సైన్స్ సెమినార్ నిర్వహించామన్నారు. జిల్లా లోని వివిధ పాఠశాలల నుంచి పాల్గొన్న విద్యా ర్థులను ప్రజెంటేషన్, వైవా, ఆప్టిట్యూడ్ టెస్ట్ ద్వారా పరీక్షించగా సంబేపల్లె మోడల్ స్కూల్‌కు చెందిన బొజ్జ శ్రీవిశ్వనందరెడ్డి మొదటి స్థానంలోనూ, వాల్మీకిపురం జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల విద్యార్థిని షాహిన్‌తాజ్ ద్వితీయ స్థానంలో నిలిచి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారని తెలిపారు. వీరు శనివారం విజయవాడలో నిర్వహించే రాష్ట్ర స్థాయి సెమినార్‌లో పాల్గొంటారన్నారు. ఇంజనీరింగ్ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్లు కరుణాకర్, రెడ్డెయ్య న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారన్నారు. ఈ కార్యక్రమంలో ఓపెన్ స్కూల్ జిల్లా కోఆర్డినేటర్ కొండూరు శ్రీనివాసరాజు, డైట్ ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ మడితాటి నరసింహా రెడ్డి, జిల్లా సైన్స్ అధికారి మార్ల ఓబుల్‌రెడ్డి, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ దిలీప్‌కుమార్, ఆప్ కాస్ట్ కోఆర్డినేటర్ రవిశంకర్‌రెడ్డి, ఎన్జీసీ కోఆర్డి నేటర్ శివలక్ష్మి, రీసోర్స్‌పర్సన్ రంజిత్, హేమంత్ కుమార్, గైడ్ టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

నిందితుడిపై పోక్సో కేసు

గాలివీడు, అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): బాలిక గోపిక మృతికి కారకుడైన శీలం దేవేంద్రపై పోక్సో కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ రామకృష్ణ తెలిపారు. ప్రేమ పేరుతో బాలికకు మాయమాటలు చెప్పి, వివిధ రకాలుగా వేధింపులకు గురి చేసి ఆత్మహత్య చేసుకునే విధంగా ప్రేరేపించిన దేవేందర్‌పై పోక్సోతో పాటు, పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. నిందితుడు కోర్టులో లొంగిపోయి జైల్లో ఉన్నాడని త్వరలో కేసు విచారణ నిమిత్తం కస్టడీలోకి తీసుకోవడానికి కోర్టులో పిటిషన్ వేశామని తెలిపారు.

లారీలు ఢీ : నలుగురికి తీవ్రగాయాలు



ఢీకొని దెబ్బతిన్న లారీలు

ములకలచెరువు, అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): ముంబై-చెన్నై జాతీయ రహదారిలోని పెద్దపాళ్యం ఫ్లైఓవర్‌పై శుక్రవారం తెల్లవారుజామున రెండు లారీలు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. మండలంలోని పెద్దపాళ్యం వద్దనున్న ఫ్లైఓవర్‌పై టమోటా క్రేట్లు తీసుకొస్తున్న లారీ, ఐరన్‌లోడుతో వెళ్తున్న మరో లారీ ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో పులిచెర్ల, తమిళనాడు రాష్ట్రానికి చెందిన లారీ డ్రైవర్లు మురళీకృష్ణ, రామ్మూర్తితో పాటు మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. సంఘటనా స్థలాన్ని పోలీసులు పరిశీలించి గాయపడిన వారిని చికిత్స నిమిత్తం స్థానిక ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

ఇద్దరు ఎర్రచందనం స్మగ్లర్లకు జైలు శిక్ష

- ఐదేళ్లు కఠిన కారాగార శిక్ష.. ఒక్కొక్కరికి రూ.3లక్షల జరిమానా
- ములకలచెరువు కేసులో తిరుపతి జిల్లా కోర్టు తీర్పు



శిక్షపడ్డ నిందితులతో ములకలచెరువు పోలీసులు

ములకలచెరువు, అక్టోబరు 17 (ఆంధ్ర జ్యోతి): ములకలచెరువు మండలంలో పట్టుబడ్డ ఎర్రచందనం కేసులో నిందితులైన ఇద్దరిపై నేరం రుజువు కావడంతో శుక్రవారం జైలు శిక్షతో పాటు జరిమానా విధిస్తూ తిరుపతి ఆర్‌ఎస్‌ఎస్ ఏడీజే కోర్టు కీలక తీర్పు వెలువరించింది. 2019లో ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తున్న కర్ణాటక రాష్ట్రం కోలార్ జిల్లాకు చెందిన నారాయణప్ప శివకుమార్(27), సుబ్రమణ్యం మంజునాథ్(27)లను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ కేసుకు సంబంధించి తిరుపతి జిల్లా ఆర్‌ఎస్‌ఎస్ ఏడీజే కోర్టులో వాదనలు జరిగాయి. ఇద్దరిపై నేరం రుజువు కావడంతో ఒకొక్కరికి ఐదేళ్ల పాటు కఠిన కారాగార శిక్ష, రూ.3లక్షల చొప్పున జరిమానా విధిస్తూ న్యాయమూర్తి నరసింహమూర్తి తీర్పు చెప్పారు. జరిమానా చెల్లించకపోతే అదనంగా ఆరు నెలలు జైలు శిక్ష ఉంటుందని తీర్పునిచ్చారు. ఎర్రచందనం పట్టుకోవడంతో పాటు కేసు విచారణ, పర్యవేక్షణ, కోర్టు లైజనింగ్‌లో అద్భుత కృషి చేసిన డీఎస్పీ మహేంద్ర, సీఐ వెంకటేశ్వర్లు, ఎస్‌ఐలు రామకృష్ణ, నరసింహుడు, హెడ్‌కానిస్టేబుల్ గణేష్‌లను ఎస్పీ అభినందించారు.

బాధ్యతాయుతంగా పనిచేయండి : జడ్పీ సీఈవో



మాట్లాడుతున్న జడ్పీసీఈవో రవికుమార్ నాయుడు

పెద్దమండ్యం, అక్టోబరు 17(ఆంధ్ర జ్యోతి): గ్రామాల అభివృద్ధి కోసం సమష్టిగా, బాధ్యతాయుతంగా పనిచేయాలని చిత్తూరు జడ్పీ సీఈవో రవికుమార్ నాయుడు తెలిపారు. శుక్రవారం ఆయన పెద్దమండ్యం మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా మండల కేంద్రమైన పెద్దమండ్యంలోని జడ్పీ హైస్కూల్‌లో ఇటీవల కురిసిన వర్షాలకు కూలిపోయిన ప్రహరీ గోడలను పరిశీలించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో పలు అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి పనులకు మంజూరైన నిధులను సకాలంలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. వర్షాల ధాటికి దెబ్బతిన్న చెరువులు, రోడ్లకు సంబంధించిన నివేదికలను సిద్ధం చేయాలన్నారు. అలాగే మండలానికి కావాల్సిన అభివృద్ధి పనుల ప్రణాళికలు కూడా పంపించాలన్నారు. తర్వాత కూటమి నేతలతో మాట్లాడారు. గ్రామాల్లో జరుగుతున్న పలు అభివృద్ధి పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీధర్‌రావు, ఏపీవో సురేంద్ర, ఏపీఎం నరసింహులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.